స్థాపితము 1926 రిజిస్టరునెం. ఎ92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 301 - :: హైద్రాబాద్ శనివారం 18-11-1961 : : - 4 పేజీలు 7 నయాపైసలు

విశాల మలయేషియా ఫెడరేషన్‌వల్ల లాభం

లండన్, నవం 17: కమ్యూనిస్టు ప్రాబల్యాన్ని అరికట్టడానికిగాను విశాల మలయేషియా ఫెడరేషన్ సిద్ధాంతం అమలు జరిగితే లాభము ఉంటుందనీ, 1963 లో సింగపూర్‌కు స్వాతంత్ర్యం లభించిన తరువాత అక్కడ అతివాదులు అధికారంలోకివస్తే వారు కమ్యూనిస్టు రాజ్యాలతో ఒప్పందాలు చేసుకొని కమ్యూనిజాన్ని విస్తరించే ప్రమాదము ఉందనీ మలయాప్రధాని టంకు అబ్దుల్ రహమాన్ నేడిక్కడ అన్నారు. బ్రిటిష్ పార్లిమెంటులో చర్చలకు వస్తూ లాహోర్‌లో ఆగినప్పుడు ఒక్క పాకిస్థాన్ తప్ప ముస్లింరాజ్యాల కామన్వెల్తు స్థాపన తెవ్వరూ శ్రద్ధ చూపనందుకు విచారం వ్యక్తపరిచాడు.

గురుద్వార ప్రబంధక కమిటీ సమావేశం బాయికాట్

ఖాట్మండూ, నవం 17: శిరోమణి గురుద్వార ప్రబంధక కమిటీలోని తారాసింగ్ వ్యతిరేక వర్గం నేడిక్కడ ఒకరహస్య సమావేశం జరిపి తాము అకాలీదళ ప్రతినిధిగా తారాసింగ్‌ను గుర్తించడంలేదనీ 29 వ ఆయన ఏర్పాటుచేసిన ప్రబంధక కమిటీ సమావేశాన్ని బాయికాట్ చేస్తామనీ మొత్తం 161 మంది కమిటీ సభ్యుల్లో తమవర్గం వారు 99 మంది ఉన్నారనీ తెలిపారు. ఈ సమావేశానికి సంత్ ఫతేసింగ్‌తోపాటు 200 మంది హాజరయ్యారు. ప్రత్యర్థివర్గం వేరే సమావేశమై ప్రబంధక కమిటీ అధ్యక్షుడుకు అభ్యర్థుల్ని నిర్ణయిస్తుందట.

ఐదు సీట్లకు పేర్లు సూచించకుండానే పి.ఇ.సి. పని ముగింపు

తెనాలి, గుంటూరు పార్లమెంటు స్థానాలకు రఘురామయ్య పేరు

హైద్రాబాద్‌నుండి డా॥ మేల్కోటే, వరంగల్‌కు ముగ్గురి పేర్ల సిఫార్సు

హైద్రాబాదు, నవంబరు 17

విజయవాడ, అనంతపురం పార్లమెంటు సీట్లకు, అత్తిలి, రఘునాథపల్లి, సిర్పూరు అసెంబ్లీ సీట్లకు మినహాయించి మిగిలిన వాటికి నేడు ప్రదేశ్ ఎన్నికల సంఘం అభ్యర్థుల్ని సిఫార్సుచేసింది. కేంద్ర రక్షణ మంత్రి శ్రీ రఘురామయ్య పేరు తెనాలి, గుంటూరు పార్లమెంటు స్థానాలకు కూడా సిఫార్సు చేయబడింది.

అత్తిలి, రఘునాథపల్లి అసెంబ్లీ సీట్లకు అభ్యర్థుల నిర్ణయ బాధ్యత పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ వల్లంరాజుకు వదలబడింది. నేడు శ్రీ వల్లంరాజు విలేఖరులతో మాట్లాడుతూ ప్రదేశ్ ఎన్నికల సంఘంపని ఇక్కడపూర్తి అయినట్లేననీ కేంద్ర పార్లమెంటరీ బోర్డు వారు తాము పంపినజాబితాను ఆమోదించేందుకుఒకటి రెండువారాలు పట్టవచ్చుననీ అన్నారు. కాగాఇప్పుడు ఇంకా సిఫార్సు చేయకుండా వదిలిన స్థానాల విషయం నేరుగా కేంద్ర పార్లమెంటరీ బోర్డు పరిశీలనలోనే తేల్చబడుతుందని భావింపబడుతున్నది.

శ్రీ వల్లంరాజు ఈ రాత్రి గుంటూరు, శాకినాడల పర్యటనకై బయలుదేరి వెళ్లారు ఆయన 23న ఢిల్లీకి వెళ్తారు. అప్పుడు ఢిల్లీలో కేంద్ర పార్లమెంటరీబోర్డు సమావేశం జరుగుతుంటుంది.

నేడు పి.ఇ.సి. నిర్ణయించిన అభ్యర్థుల స్థానాలు, పేర్లు ఇవి:

లోకసభకు

రాజమండ్రి: కొవ్విడి లింగరాజు, ఎన్. రెడ్డినాయుడు, కర్నల్ డి.ఎస్. రాజు; గుడివాడ: ఎన్. అంకినీడు; విజయవాడ: తేలలేదు; తెనాలి: కొత్తరఘు రామయ్య, పి సాంబ్, జగ్గయ్య; గుంటూరు: కొత్తరఘురామయ్య, టి.ఎస్. పాలన్; ఒంగోలు: ఉస్మానలీఖాన్, మద్దిశుదర్శనం, మార్కాపూర్: టి ఎస్. బాలిరెడ్డి; హైద్రాబాదు నగరం: డా॥ జి ఎస్. మేల్కోటే; వరంగల్: మిర్జాఖుర్ బేగ్, టి.ఎస్.పాలన్, యూనస్ సలీం: అనంతపూర్: తేలలేదు,

అసెంబ్లీకి

పుంగనూర్: రామస్వామి రెడ్డి, నాగర్‌కర్నూల్: మహేంద్రనాథ్, మహేంద్రరావు, సిర్పూరు తేలలేదు, అత్తిలి, రఘునాథపల్లి: ప్రదేశ్ అధ్యక్షుడు నిర్ణయిస్తారు.

పంటల పోటీలు

హైద్రాబాద్, నవం 17

1960-61, 1961-62 వ సంవత్సరాలలో వరి, జొన్న పంటల పోటీలను వేరువేరుగా నిర్వహించాలని ప్రభుత్వము ఆదేశించింది. రాష్ట్రంలోని అన్నిజిల్లాలకు అన్నిరకాలయిన వరి ధాన్యాలకు యేవిధంగాఉత్పత్తిచేసినా సరే ఈ వరిపంటల పోటీ వర్తిస్తుంది. నీటిపారుదల సౌకర్యంలేకుండా దిగువ జిల్లాలలో ఉత్పత్తిచేసే జొన్నపంటకు మాత్రమే జొన్నపంటపోటీవర్తిస్తుంది. 1. అనంతపురం, 2 కడప, 3. కర్నూలు, 4. నెల్లూరు, 5. కృష్ణా, 6. గుంటూరు, 7. హైద్రాబాద్, 8. ఆదిలాబాదు, 9. కరీంనగర్, 10. ఖమ్మం, 11. మహబూబ్‌నగర్, 12. మెదక్, 13. నల్లగొండ, 14. నిజామాబాద్, 15. వరంగల్. 1960-61 వ సంవత్సరంలో ఈ పథకంక్రింద నిర్వహించే పోటీలకు బహుమతుల మొత్తం రు 21 వేలను (వరికి రు. 16500, జొన్నకురు. 4500) ప్రభుత్వం మంజూరుచేసింది. గ్రామం, జిల్లాకు జిల్లా, రాష్ట్రస్థాయిలలో యీ పోటీలను నిర్వహించి బహుమతులు ఇస్తారు. వర్తమాన ఫసలీ సంవత్సరం (1961 జూన్ 30 వ తేదీవరకు) జరిగిన అన్నిరకాల వరిపంటల నికరమైన ఉత్పత్తికి ఈపోటీ వర్తిస్తుంది. ఒక ఎకరాకు జరిగే గరిష్ఠదిగుబడినిబట్టి బహుమతులు ఇస్తారు. కర్షకులందరు అంటే కర్షక యజమానులు, కౌలుదారులు యీ పోటీలలో పాల్గొనవచ్చును. ప్రభుత్వ శిక్షణాలయాలు, పరిశోధనా సంస్థలు పోటీలలో పాల్గొనవచ్చు, అయితే బహుమతులకు మాత్రం వాటికి అర్హత వుండదు. అరయెకరం అంతకు ఎక్కువ విస్తీర్ణంలో సేద్యం చేసినవారు మాత్రమే ఈ పోటీలలో పాల్గొనవచ్చు. పోటీలలో పాల్గొనే ప్రతి పోటీదారు ప్రతి భూఖండానికి రు. 1 చొప్పున రుసుం చెల్లించాలి.

(చివరి పేజీ చూడుడు)

బిహార్ వరదబాధితులకు మరో 8 వేలు

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ విరాళం

హైద్రాబాద్, నవం 17

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన సచార్ బిహార్ గవర్నర్ డా॥ జాకీర్ హుసేన్‌కు వరదబాధితుల సహాయార్థం 8 వేల రూపాయలు పంపారు. శ్రీ సచార్ ఇంతకుమునుపు 2 వేలు పంపిఉన్నారు.

రైలు—వ్యానుడీకొని ముగ్గురి మృతి

కొలంబో, నవంబర్ 17

దక్షిణ సిలోన్‌లోగల గాలెకు వెళ్ళే రైలు అహుంగులవద్ద ఒక శకటంతో డీకొనడంవల్ల ముగ్గురు చనిపోయారు. ఎనిమిదిమంది గాయపడినారు. ప్రమాదస్థలము ఇక్కడికి 40 మైళ్ళ దూరములో ఉన్నది.

అమెరికానుంచి భారత ప్రభుత్వానికి 26కోట్లు

హైద్రాబాదు, విజయవాడలకు పాలపథకాలు

న్యూఢిల్లీ, నవం 17

అమెరికా పి. ఎల్. 480 నిధుల నుంచి భారత ప్రభుత్వానికి మొత్తం రు. 26.4 కోట్లు ఇవ్వడానికి నాలుగు ఒప్పందాలు చేసుకుంది.

ఇందులో అత్యధిక భాగం అనగా రు. 20 కోట్లు జాతీయ రహదార్ల అభివృద్ధికై వినియోగిస్తారు. ఈ గ్రాంటు జాతీయ రహదారులు, పాడి అభివృద్ధి, భూసార, జల సంరక్షణ, భూగర్భ జల అన్వేషణ పథకాల కొరకై మంజూరు చేయడం జరిగింది. ఈ మొత్తంలో రు 3.6 కోట్లువినియోగించబడే పాలపథకాలు అమలుజరిగే నగరాలలో హైద్రాబాదు-విజయవాడలు కూడా ఉన్నాయి. రు. 2 కోటు కేటాయించిన భూసార సంరక్షణ ప్రాజెక్టు అమలు జరిగే ఆరగాడి ప్రాంతాలలో తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతంకూడా చేరి ఉంది. భూగర్భజల అన్వేషణ కార్యక్రమానికై రు. 80 లక్షలు ఖర్చు పెట్టడానికి తలపెట్టారు. సాలుకు నూరు బావులు చొప్పున త్రవ్వకంజరిగే యీ కార్యక్రమం కొనసాగే రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ కూడా ఉన్నది.

ఈ గ్రాంటు సొమ్ము పైమూడు పథకాలకూ తృతీయ పంచవర్ష ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలో కాగల ఖర్చు భరించడానికి ఉపయోగపడుతుంది.

కామన్‌వెల్తు ప్రెస్ యూనియన్ బృందం

కలకత్తా, నవంబరు 17

పదురోజులపాటు భారతదేశంలో పర్యటన జరిపిన కామన్‌వెల్తు ప్రెస్ యూనియన్ సభ్యులు నేడు తూర్పు పాకిస్తాన్‌కు వెళ్ళిపోయారు.

ఫతేమైదాన్‌లో 18 నుండి జరిగే క్రికెట్ మ్యాచ్‌లో ప్రెసిడెంటు జట్టుతో ఆడేందుకు బొంబాయి నుండి వచ్చిన ఎం. సి సి. జట్టుకు 17వ తేదీన విమానాశ్రయంలో హైద్రాబాద్ క్రికెటు అసోసియేషన్ అధ్యక్షుడు మేజర్ గురుస్వామి, కార్యదర్శి గులాం అహ్మద్‌లు స్వాగతమిచ్చారు.

ఆయుర్వేదయునానీ కాలేజీల మూసివేత

సెప్టెంబర్ 18నుండి సాగుతున్న విద్యార్థుల సమ్మెఫలితంగా ప్రభుత్వ నిర్ణయం

హైద్రాబాద్, నవం 17

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్వహణలో ఉన్న ఆయుర్వేద, యునానీ కళాశాలల్ని కాలవ్యవధిలేకుండా నేటినుండిమూసివేశారు.

అల్లోపతి విధానాన్ని తాము ప్రాక్టీసు చేయజాలదని ప్రభుత్వాన్ని నిషేధించినందుకు నిరసనగాను, ఫార్మశాలజీ బోధనకు తగిన మంచి లేబొరేటరీ సౌకర్యాలు తమకు లేనందుకు నిరసనగాను ఆయుర్వేద కళాశాల విద్యార్థులు 450 మంది సెప్టెంబర్ 18నుండి సమ్మెచేస్తున్నారు.

యునానీ కాలేజీలోని 200 మంది విద్యార్థులు కూడా ఈ సమ్మెలో గత వారం చేరారు.

కాలేజీలకు హాజరు కాదలిచి వెళ్లుతున్న విద్యార్థుల్ని కూడా యునానీ కాలేజీ విద్యార్థులు కొందరు బలవంతాన తరగతులనుండి బయటకులాగుకు వస్తున్నందున ఇప్పుడీ కాలేజీల్ని మూసివేయడానికి నిర్ణయించబడిందని ఇండియన్ మెడిసిన్ వ్యవహారాల స్పెషలాఫీసర్ తెలిపారు. విద్యార్థుల డిమాండ్లు పరిశీలించబడుతాయనీ ప్రభుత్వము హామీఇచ్చినప్పటికీ విద్యార్థులు సమ్మె విరమించేస్థితిలోలేరని కూడా ఆయన అన్నారు.

కాలేజీవద్ద పోలీసు బందోబస్తుచేయబడింది.

'కొత్త పేస్కేళ్లనిరాకరణ గత్యంతరం'

శాసనమండలి సభ్యుడు శ్రీరాఘవాచారి ప్రకటన: అన్నిఅంశాల పరిశీలనతరువాతనే అమలు పరుస్తున్నామని ప్రభుత్వ వివరణ

హైద్రాబాదు, నవం 17

జీతంలో కరువుబత్తెమును విలీనం చేస్తూ ప్రభుత్వం గావించిన కొత్త వేతనాల స్కేళ్ళను నిరాకరించడం తప్ప వేరే మార్గం లేదని శ్రీ వి. పి. రాఘవాచారి (ఎం. ఎల్. సి.) నేడొకప్రకటనలో అన్నారు.

ఉపాధ్యాయులు యన్. జి. ఓ. లు, ఇతర ఉద్యోగులు కొత్త స్కేళ్ళను వెలిబుచ్చిన అభిప్రాయాలను, అభ్యంతరాలను, ఆ తర్వాత 23 నవంబర్ నాడుజరిగిన జాయింటుస్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ఉద్యోగుల ప్రతినిధులు గావించిన సూచనలను వేటిని లక్ష్యం చేయక యథాతథంగా కొత్త వేతనాల స్కేళ్లను అమలులోకి తెస్తూ ప్రభుత్వము ఉత్తర్వుల వెలువరించినందున ఆంధ్ర ప్రదేశ్ యన్.జి.ఓ.ల సంఘం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు తమ తీవ్ర నిరసనను తెలియచేశారు.

ప్రస్తుతమున్న ఉద్యోగులందరికీ కనీసం 10 రూపాయలయినా లాభం కలిగేటట్లు చూడవలసిందని ఉద్యోగులు కోరిన కోరికలను ప్రభుత్వం తృణీకరించింది. "ఫిట్మెంట్ ఫార్ములా"లో ఏ మార్పూ చేయబడలేదు. తెలంగాణా ఉద్యోగులస్కేళ్లను మళ్ళీ స్పృశించడం జరుగలేదు. ఈ కారణాలవల్ల కొత్త వేతనాల స్కేళ్ళను నిరాకరించడం తప్ప ఉద్యోగులకు గత్యంతరం లేదని శ్రీ రాఘవాచారి పేర్కొన్నారు.

ప్రభుత్వ ప్రకటన

పే స్కేళ్ళను అమలులోకి తెస్తూ రాష్ట్రప్రభుత్వ ఆర్థికశాఖ 15వ తేదీన ప్రభుత్వ ప్రకటన జారీచేసింది అంతక్రితం రోజున ఒక వివరణనిస్తూ ప్రభుత్వం మద్రాసు రాష్ట్రంలో అనుసరించిన పద్ధతినే అనుసరిస్తూ పేస్కేళ్ళ సవరింపు మొత్తంమీద జరిగిందని తెలిపింది. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాలలో వెలిబుచ్చబడిన అభిప్రాయాలన్నీ గమనింపబడిన తర్వాతనే కొత్త పే స్కేళ్ళ అమలు ఉత్తర్వు ఇవ్వబడినట్లు నేడొకప్రకటనలో తెలుపబడింది.

చీఫ్ జస్టిస్ అమోదంతో కొత్తస్కేళ్ళను హైకోర్టుసిబ్బందికికూడా వర్తింపచేట్లు చేయబడింది. 1961 నవంబరు 1 నుండి లేదా తాముఎన్నుకొనే తేదీనుండి ప్రభుత్వోద్యోగులకు కొత్త స్కేళ్లుఅమలుజరుగుతాయి. ప్రభుత్వాధీనములోని పరిశ్రమలకు, వర్క్ ఛార్జుడ్ వ్యవస్థలకు, రిటైరై 1931 నవంబరు 1కి ముందు తిరిగి ఉద్యోగంలోకి తీసుకోబడిన వారికి ఈ స్కేళ్ళు వర్తించవు.

దేశరక్షణకు ప్రాంతీయ సైన్యం బాసట

రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవం 17

ప్రాంతీయ సైన్యం, సహాయ వైమానిక దళాల దినోత్సవ సందర్భంగా కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వి.కె. కృష్ణమీనన్ ఒకసందేశాన్ని ఇస్తూ, ప్రాంతీయసైన్యాలలో ప్రజలు విరివిగా చేరి విప్లవసమయాలలో దేశ రక్షణ నిమిత్తము మామూలు సైన్యాలకు బాసటగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రాంతీయ సైన్యాలకూ మామూలు సైన్యాలకు ఒకేరకం వేతనాలు ప్రతిఫలం ముట్ట చెబుతున్నాము. ఒకే విధమైన నిబంధనలకు అవి లోబడి ఉన్నాయి. ఒకేరకం విధులను అవి నిర్వర్తిస్తాయి. మామూలు సైన్యానికి పని ఒత్తిడి ఎక్కువ అయినప్పుడు, ఉదాహరణకు కాంగోకు సైన్యాలను పంపిన సందర్భమే తీసుకోండి, అప్పుడు ప్రాంతీయ సైన్యం మామూలు సైనికుల స్థానాన్ని ఆక్రమిస్తోంది; రిక్రూట్మెంటుద్వారా ఆల్‌టును భర్తీ చేసేవరకూ వారాస్థానాలలో ఉంటారు. 12 వళ్ళ క్రితం పార్లమెంటు చట్టం ద్వారా పౌరులకు ప్రాతినిధ్యంవహించే ప్రాంతీయ సైన్యం ఏర్పడింది. మామూలు పౌరులకు తమవృత్తిఉద్యోగాలను విరమించుకోకుండా, దేశ రక్షణకు తోడ్పడే అవకాశం కల్పించడమే దీని ఉద్దేశం. మన మామూలు సైన్యంతోగాని మన జవాన్లతో గాని పోల్చినప్పుడు మన ప్రాంతీయ సైన్యం శాలాచిన్నది. అనుమతించిన బలంగానికి అదియింకా 10 శాతం తక్కువగానే ఉంది.

ప్రాంతీయ సైన్యంలో "జవాను" అంటే చౌకీదారు లేదా లోపరు దివి జనుగుమాస్తావంటివాడు అనుకోవడం పొరపాటనీ కమిషన్లకోసం వేచుకుని ఉండకుండా లాయర్లు డాక్టర్లువ్యాపారస్తులు మొదలైనవారంతా సమాజములో తమప్రతిపత్తి అర్జనలో నిమిత్తములేకుండా ప్రాంతీయ సైన్యంలో చేరే రోజు రాగలదనీ శ్రీ మీనన్ ఆశిస్తున్నారు.

పురుషులు మాత్రమే చేరడానికి వీలైన ఏడు లేక ఎనిమిదిస్క్వాడ్రన్లు, ప్రస్తుతం మన సహాయ వైమానిక దళములో ఉన్నాయి. వీరు అవసర సమయాలలో ముఖ్యంగా రవాణాకు సంబంధించిన విధులు, సహాయ చోదకుల విధులు నిర్వర్తిస్తూ ఉంటారు. అంతేకాక భూకంపాలు కరువు కాటకాలు మొదలైనవి వచ్చినప్పుడు తోడ్పడతారు. అందువల్ల అన్ని వృత్తులకుచెందిన యువకులు ప్రాంతీయ సైన్యాలలో చేరాలని కోరుతున్నానని శ్రీ మీనన్ విజ్ఞప్తిలో తెలిపారు.

హైదరాబాదులో ప్రాంతీయ సైన్యం దినోత్సవం

హైదరాబాదులో నవంబరు 21 న జరుగనున్న ప్రాంతీయసైన్యం దినోత్సవాల సందర్భంలో వ్యాయామ శిక్షణ ప్రదర్శన, దేశ రక్షణలో ప్రాంతీయ సైన్యం పాత్రను నిరూపించే అభ్యాస యుద్ధవిన్యాసాలు ముఖ్యమైన కార్యక్రమాలు. ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఆరోజు సాయంత్రము 3-45 గంటలకు అసిఫ్‌నగర్‌లోని టి ఎ. బెటాలియను ప్రధాన కార్యాలయంలో జరిగే ప్రధాన ఉత్సవాలకు అధ్యక్షతవహిస్తారు.

పోర్చుగల్‌కు మద్దతిస్తున్న నాటో రాజ్యాలు

ఆసియా ప్రజలు నాటోకూటమిని ద్వేషించగలరని ప్రధాని నెహ్రూ

మెక్సికోసిటి నవం 17

మెక్సికో పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో ప్రధానినెహ్రూప్రసంగిస్తూ భారత ప్రజలకు ప్రజాస్వామిక వ్యవస్థలో సంపూర్ణ విశ్వాసం ఉన్నదనీ సాంఘిక ఆర్థిక సమానత్వాన్ని గూడా భారతీయులు విశ్వసిస్తారని పేర్కొన్నారు.

"పెక్కు దేశాలలో ఆర్థిక సాంఘిక తదితర రకాల స్వాతంత్ర్యాలు ప్రజలకు కొరవడి ఉండటం మేం చూస్తున్నాం. పోర్చుగల్ వలసతత్వాన్ని పెంచిపోషించడం బలపరచడమే నాటోరాజ్యాల కూటమి పని ఐతే ఆసియా ఖండమంతా నాటో అంటే ద్వేషం ప్రజలకు తప్పదు. పోర్చుగల్ వలసలలోనే కాదు పోర్చుగల్ దేశములోగూడా దాని ప్రజలకు ఏమాత్రము స్వాతంత్ర్యంలేదు. ఘోరమైన నిరంకుశత్వం కొనసాగుతున్నది, పోర్చుగల్ పరిస్థితి దానిచర్యలగూర్చి నాటో రాజ్యాలు సిగ్గుపడాలి" అని ప్రకటించారు.

కేరళ మిశ్రమ మంత్రివర్గం

సాఫీగానే నడవగలదని శ్రీ ఢేబర్ విశ్వాసం

త్రివేండ్రమ్, నవంబర్ 17

మాజీకాంగ్రెసు అధ్యక్షులు యు. ఎన్. ఢేబర్ ఇక్కడికాంగ్రెసు నాయకులతోను పి. ఎస్. పి ముఖ్యమంత్రితోను సంప్రదించిన అనంతరము ప్రతికల వారితో మాట్లాడుతూ ప్రభుత్వం మరియువ్యవహారస్థాయిలోపరిస్థితినర్దుకుంటున్నదని మంత్రిమండలిలోని విభేదాల పరిష్కారానికి గవర్నర్ సహాయముతో కాంగ్రెసు పి. ఎస్. పి. విభాగాలు కృషి చేస్తున్నాయని ఇవి ఒక అంగీకారానికి రాగలవనే తాము ఆశిస్తున్నామని తెలిపారు.

ఇక్కడ ఢేబర్ రాజభవన్‌లో దిగారు.

కాంగ్రెస్‌లో బౌద్ధమతస్థులచేరిక

సాంగ్లి, నవంబర్ 17

ఇక్కడికి ఆరుమైళ్ళ దూరములో గల సామ్‌దోలి గ్రామములో గత రాత్రి జరిగిన ఒక సమావేశమందు బౌద్ధమతాన్ని స్వీకరించిన 250మంది కాంగ్రెసులో చేశారు.

హఠాత్తుగా యు.పి. అసెంబ్లీ నిరవధికంగా వాయిదా

లక్నో, నవం 17

సోషలిస్టు సభ్యులు గందరగోళ పరిస్థితి కల్పించిన ఫలితంగా నేడు యు.పి. విధానసభ అకస్మాత్తుగా నిరవధికంగా వాయిదా వేయబడింది.

యు.పి విద్యామంత్రి ఆచార్య జుగుల్ కిశోర్ రాష్ట్రంలో 8వ తరగతి నుండి ఇంగ్లీషు బోధనను ప్రవేశపెట్టే అంశంపై ప్రత్యేక చర్చను ప్రారంభిస్తూ ప్రకటన చేసిన అనంతరం డిప్యూటిస్పీకర్ శ్రీ రాంనారాయణ త్రిపాఠీ కార్యక్రమం ప్రకారం సభను నిర్వహించదలచగా సోషలిస్టుసభ్యుడు శ్రీ మోతీలాల్ అవస్తి లేచి కొన్ని ప్రశ్నలడగడం ప్రారంభించారు. మీ సమయం వచ్చినప్పుడు అడగవచ్చునని స్పీకర్ అన్నారు. అప్పుడు సోషలిస్టు గ్రూపు నాయకుడు శ్రీ రాజనారాయణలేచి తాము ఇంగ్లీషుకు వ్యతిరేకంగా చాలా సేపటేళాము కనుక తమకు ప్రాధాన్యం ఇవ్వాలంటూ స్పీకర్ హెచ్చరిస్తున్నాసికత ప్రసంగం ప్రారంభించాడు. దానితో స్పీకర్ సభను 10 నిమిషాలు వాయిదావేసి తిరిగివచ్చి తాననుకున్నట్లు పరిస్థితి సర్దుకోలేదు కాబట్టి నిరవధికంగా వాయిదా వేస్తున్నానని ప్రకటించారు.

పోర్చుగల్ కు మద్దతిస్తున్న నాటో రాజ్యాలు

ఆసియా ప్రజలు నాటోకూటమిని ద్వేషించగలరని ప్రధాని నెహ్రూ

మెక్సికోసిటి నవం 17

మెక్సికో పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో ప్రధానినెహ్రూప్రసంగిస్తూ భారత ప్రజలకు ప్రజాస్వామిక వ్యవస్థలో సంపూర్ణ విశ్వాసం ఉన్నదనీ సాంఘిక ఆర్థిక సమానత్వాన్ని గూడా భారతీయులు విశ్వసిస్తారని పేర్కొన్నారు.

"పెక్కు దేశాలలో ఆర్థిక సాంఘిక తదితర రకాల స్వాతంత్ర్యాలు ప్రజలకు కొరవడి ఉండటం మేం చూస్తున్నాం. పోర్చుగల్ వలసతత్వాన్ని పెంచిపోషించడం బలపరచడమే నాటోరాజ్యాల కూటమి పని ఐతే ఆసియా ఖండమంతా నాటో అంటే ద్వేషం ప్రజలకు తప్పదు. పోర్చుగల్ వలసలలోనే కాదు పోర్చుగల్ దేశములోగూడా దాని ప్రజలకు ఏమాత్రము స్వాతంత్ర్యంలేదు. ఘోరమైన నిరంకుశత్వం కొనసాగుతున్నది, పోర్చుగల్ పరిస్థితి దానిచర్యలగూర్చి నాటో రాజ్యాలు సిగ్గుపడాలి" అని ప్రకటించారు.

కిండూ కేంద్రాలపై సమితి విమానదాడి

తిరుగుబాటు సేనలు తప్పించుకొనే వీలులేకుండా దిగ్బంధనం

ఎలిజబెత్‌విల్, నవం 17

కిండూ ప్రాంతంలో కాంగో తిరుగుబాటు సైనికుల కేంద్రాలు మూడింటిమీద నేడు ఐక్యరాజ్యసమితి విమానాలు దాడి జరిపాయని ఇక్కడికందిన రేడియోవార్తలవల్ల తెలిసింది. కిండూ ప్రాంతంలోని అన్ని విమానాశ్రయాలనూ మూసివేస్తూ సమితి ఉత్తర్వులు చేసింది కూడా.

18 గురు ఇటలీ వైమానికులు హత్యకు కారకులైన కాంగో తిరుగుబాటు సేనలు ఎటుతప్పించుకుపోనీకుండా సమితి ఈ చర్యలు తీసుకుంది. కిండూలోనే ఉన్నట్లు భావింపబడుతున్న కాంగో ఉపప్రధాని గిజెంగాను కూడా తప్పించుకోనీకుండా ఈ చర్యలుద్దేశింపబడతాయనిఅభిజ్ఞుల భావన-అయితే ఆతడిపాటికే తప్పించుకుపోయాడనీ ఒకవదంతి కూడా ఉంది. గోమా, బుకావు వద్దగల మలయా సేనలు కూడా కిండూకు చేరుకుంటూ అన్ని మార్గాల్ని మూసివేస్తున్నాయి. ఆల్బర్టువిల్‌లో కూడా సమితి సేనలను ఇతోధికంగా బలపరుస్తూ సేనలతో జెట్ విమానాలు పంపబడ్డాయి.

కాంగో ప్రధాని అదౌలా కిండూ దురంతాన్ని నిరసిస్తూ సమితి చర్యలకు సర్వవిధాలా సహకరిస్తానని గత రాత్రి ప్రకటించాడు. నల్గురు సమితి సభ్యులు, నల్గురు కాంగో సభ్యులు గల విచారణ సంఘం నేడు కిండూకు బయలు దేరుతున్నది.

పంజాబ్ కమీషన్ పునర్నిర్మాణం

మాస్టర్ తారాసింగ్ అభ్యర్థన

అమృతసర్, నవం 17

దేశ రాజకీయ వ్యవహారాల్లో ప్రధాని ఆయన పార్టీకి గల విశాల ప్రభావానికి ఏమాత్రం లోనుకాని ప్రసిద్ధులు పంజాబ్ కమీషన్‌లో ఉండాలని మాస్టర్ తారాసింగ్ నేడొక ప్రకటన చేశాడు.

తాను జూన్ 11వ తేదీన ఒక లేఖ వ్రాశానని అందులోనే పంజాబీసూబా ఇవ్వకపోవడమే సిక్కులపట్ల వివక్షణకు గురిపేసే చర్య అని పేర్కొని ఉన్నాననీ కాగా సిక్కులు ఉద్రేకపడడానికి దారితీసిన పరిస్థితుల విచారణకు ఉన్న అధికార సంఘాన్ని వెయ్యాలని కోరాననీ తారాసింగ్ నేడు పేర్కొన్నారు.

కమీషన్ సభ్యుల విషయంలోను అది విచారించాల్సిన అంశాల విషయంలోను తిరిగి ఆలోచించి అకాలీదళ్‌కు విశ్వాసం చేకూర్చాల్సిందిగా తారాసింగ్ ప్రధానికి, కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశాడు.

మహారాష్ట్రలో పి.ఎస్.పి. రిపబ్లికన్ పార్టీల ఎన్నికల కలయిక

బొంబాయి, నవం 17

మహారాష్ట్రలో ఈసారి జనరల్ ఎన్నికలందు ప్రజాసోషలిస్టుపార్టీ, రిపబ్లికన్ పార్టీ (కాంబ్లేవర్గం) లు కలిసి పోటీలు చేయడానికి నిర్ణయించుకున్నాయి. అసెంబ్లీ, లోకసభసీట్లు ఈ రెండు పార్టీలు పంచుకుంటాయి. మొత్తం 265 అసెంబ్లీ, 44 లోకసభా స్థానాలకు ఈపార్టీలు పోటీచేస్తాయట.

బెరూన్ లాల్ దర్వాజ

మక్దుంపురా గడ్డమీది దేవాలయంలో శ్రీ హనుమత్సంప్రోక్షణ 18 నుండి 19 వరకు జరుగుతున్నది. నేటిసాయంత్రము 4 గంటలకు పూర్ణాహుతి సంప్రోక్షణము. ఆదివారం ఉదయం 9 నుండి 12 గంటలకు ఊరేగింపు, అవబృధ సేవ, బీదలకు అన్నదానం జర్గుతాయి.

వియన్‌టేన్‌లో చర్చలు

వియన్‌టేన్, నవం 17

తటస్థవాద మాజీప్రధాని సౌవన్న ఫానూలాసోస్ ప్రతిష్టంభనతొలగింపున వైవియన్‌టేన్‌లో నేముగ్గురురాకుమారుల సమావేశాన్ని ప్రతిపాదించగా రాయల్ ప్రభుత్వ ప్రధాని బోనోం అంగీకరించారు. నవంబరు 24 నుండి 27 లోగా ఈచర్చలు జరుగవచ్చు.

హైదరాబాద్-ఇబ్రహింపట్నంల మధ్య షటిల్ బస్సు సర్వీసు

ఆర్.టి.సి. అధికార్లచే ఏర్పాటు

హైదరాబాదు, నవం 17

హైదరాబాదు ఇబ్రహింపట్నము దేవరకొండ బస్సు మార్గంలో ప్రయాణికులరద్దిని తగ్గించుటకు ఈ నెల 21వ తేదీనుంచి హైదరాబాదు- యిబ్రహింపట్నంల మధ్య 2 షటిల్ బస్ సర్వీసులను నడపడానికి ఆర్.టి.సి. అధికారులు నిశ్చయించారు.

ఈ బస్సులు హైదరాబాదు సిటీబస్ డిపోనుంచి ఉదయం 10-30 గంటలకు సాయంత్రం 6-30 లకు యిబ్రహింపట్నానికి బయలుదేరుతాయి. అక్కడి నుంచి ఉదయం 6-30 గంటలకు 12 గంటలకు బస్సులుబయలుదేరుతాయి.

క్రికెట్ స్పెషల్ బస్సుల యేర్పాటు

ఫతేమైదానంలో యీ నెల 18 వ తేదీనుంచి 20 వ తేదీవరకు క్రికెట్ ఆటల పోటీలను చూడగోరే పౌరుల సౌకర్యార్థం రాష్ట్రరోడ్ రవాణా సంస్థ అధికారులు ప్రత్యేక బస్సులను యేర్పాటుచేయ నిశ్చయించారు.

మామూలుగా నడిచే బస్సులతో పాటు యీ స్పెషల్ బస్సులు సికింద్రాబాదు రైల్వేస్టేషన్, రాణిగంజ్, మారేడ్‌పల్లి, చార్మినార్, రెసిడెన్సీ, చిక్కడ్‌పల్లి, మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, బహదుర్‌పుర నుంచి ఉదయం 9 గంటలకు బయలుదేరుతాయి. తిరిగి వెళ్ళడానికి వీలుగా సాయంత్రము 5-15 గంటలకు ఫతేమైదానములో క్రికెట్ ఆటల పోటీలుచూచి ఆయా ప్రాంతాలకు వెళ్ళేవారికి బస్సులు అందుబాటులోఉంచబడతాయని తెలుస్తున్నది.

అనకట్టలకుసంబంధించి కేంద్ర శాఖ

ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి బోర్డు సూచన

న్యూఢిల్లీ, నవం 17

అనకట్టల పరిస్థితి జాగ్రత్తగా పరిశీలిస్తూ ఉండడానికి కేంద్రంలో అనకట్టలకు సంబంధించిన ఒకశాఖ నెలకొల్పబడాలని కేంద్ర నీటి పారుదల విద్యుచ్ఛక్తి బోర్డురెండవనాటి వార్షికసమావేశంలోసూచించింది. డాక్టర్ కె.ఎల్. రావు నాయకత్వాన భారత ప్రతినిధుల ఇటీవలజరిగిన అంతర్జాతీయ ఇంజినీరింగ్ సమావేశాలకు హాజరై గణించిన అనుభవంద్రష్ట్యా ఈసూచన చేయబడింది. ఈ కొత్తసర్వీసుమూలముగా అనకట్టల నమూనా-నిర్మాణాలమధ్య సంబంధం ఏర్పడడానికీ, అనకట్టల ప్రత్యక్ష పరిశీలనలు జరపడానికీ, వీలు కలుగుతుంది. అవి సక్రమంగా పనిచేయడానికి అవసరమైన ఇతర పనులన్నీ ఈ శాఖ నిర్వహిస్తుంది. ఇంజినీరింగు సాంకేతిక శాస్త్రములో ఇటీవల సాధించిన పురోభివృద్ధిని గురించి చర్చలు జరిగిన యీ సంవత్సరపు అంతర్జాతీయ సమావేశాలలో చాల తక్కువమంది భారతీయులు మాత్రమే పాల్గొన్నందుకు బోర్డు విచారం ప్రకటించింది. ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి రంగంలో మనం ప్రారంభించదలచిన బృహత్పథకాలదృష్ట్యా అంతర్జాతీయ సమావేశాలకు ఇంకా ఎక్కువమంది ప్రతినిధులను పంపాలని ప్రభుత్వాన్ని కోరింది.

ఆర్థిక గణాంక సిబ్బంది

కొత్తగా రెండుసర్వీసులఏర్పాటు

న్యూఢిల్లీ, నవంబరు 17

అభివృద్ధి కృషికి భారత ప్రభుత్వం ఇస్తున్న అత్యధికప్రాధాన్యం దృష్ట్యా ఆర్థిక, గణాంక సర్వీసులు అనే రెండు కొత్తసర్వీసులు ఏర్పాటు చేస్తారు. ఇవి భారత ఆర్థికసర్వీసు, భారత గణాంక సర్వీసు అని వ్యవహరించ బడతాయి. ప్రస్తుతము వివిధ మంత్రిత్వశాఖలలో ఆర్థిక, గణాంక వ్యవహారాలు నిర్వహిస్తున్న బస్సింధిని వారి వారి అర్హతలు యోగ్యతలనుబట్టి యీకొత్త సర్వీసులలోకి తీసుకుంటారు.

ఈరెండు సర్వీసులకు వెరొకబోర్డు ఏర్పాటు చేస్తారు. ఈ సర్వీసులలో అనుమతించిన శాశ్వత ఉద్యోగుల సంఖ్యనుచేశీయవ్యవహారాలమంత్రిత్వశాఖబోర్డు సలహాతో, ఆర్థికమంత్రిత్వశాఖ ఆమోదముతో నిర్ణయిస్తుంది. మంత్రిమండలి కార్యదర్శిబోర్డుకుఅధ్యక్షులుగా ఉంటారు. వీరుశాఖబోర్డులో నలుగురు సభ్యులు ఉంటారు. ఈనలుగురిలో కనీసము ఇద్దరు దీనితో సంబంధము కల మంత్రిత్వశాఖలకు చెందిన కార్యదర్శులు సభ్యులుగా ఉంటారు.

సవరణ

17-11-61 తేదీ 3వ పేజీ మొదటి కాలంలోని ప్రకటనలో దిగువన కావేటి మైసయ్య అను పేరును కావేటి మైసమ్మ బాబె విచ్చయ్యగా సవరించి చదువుకోగలరని పాఠకులకు తెలియ జేయునైనది.

ప్లవ సం॥ కార్తిక శు॥ ఏకాదశి
రా 10-24 ఉ భా రా 1-34
ప వ 12-2 మొ: 1.32 వరకు
(శాలివాహన శకము: 27-8-1883)
18-11-1961 శనివారము

"ఏను గర్త నను ట యె ఱుఁగమి దాఁ గర్త యేని నేమిఫలము నెడలకుండ నఖిల కర్మములును నాచరించుచునున్న వాఁడె కాన కర్త గాఁడు దాను."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం 35280

18 నవంబర్ 1961

శనివారము

ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయకఅవసరాలు

—(o)—

వ్యవసాయకముగ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము మన దేశమున అత్యంత ప్రాధాన్యత వహించుచున్నది. భారత దేశమునకు ధాన్యాగారముగ రూపొందగల అవకాశములు మన రాష్ట్రమునకు పుష్కలముగా నున్నవని నిస్సందేహముగా చెప్పవచ్చును. ఇప్పటికే వ్యవసాయ ఉత్పత్తిలో ప్రత్యేకించి ఆహార ధాన్యాల ఉత్పత్తిలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము ప్రథమ శ్రేణిలో లెక్కించ బడుచున్నది. నాగార్జునసాగర్, పోచంపాడు ప్రాజెక్టులు సంపూర్ణముగ నిర్మించబడి కృష్ణా, గోదావరి నదీ జలాల వినియోగము మన రాష్ట్రమున గరిష్ఠ ప్రమాణమున జరిగినచో భారత దేశమున ఆహార సమృద్ధిని సాధించుట మిక్కిలి సులభము కాగలదు. కాని మనరాష్ట్ర అవసరాల యెడ కేంద్ర ప్రభుత్వ వైఖరి కొంత విచారకరముగ నున్నది. వ్యవసాయమునకు అవసరమైన మామూలు పరికరములు, వస్తువులను అందించుటలో కూడ కేంద్ర ప్రభుత్వము ప్రోత్సాహకరముగ ప్రవర్తించుట లేదని తెలియుచున్నది. ఇట్టి ప్రవర్తన దేశ ప్రయోజనాలకు భంగము కలిగించగలదని చెప్పవచ్చును. ఇటీవల హైదరాబాద్ నగరములో పత్రికా ప్రతినిధులతో ముచ్చటించుచు మనరాష్ట్రవ్యవసాయ శాఖామాత్యులు శ్రీ నూకల రామచంద్రా రెడ్డిగారు వెల్లడించిన విషయాలను జాగ్రత్తగా గమినించవలసి యున్నది.

మన రాష్ట్ర అవసరాలను దృష్టియందుంచుకొని 322500 టన్నుల ఎరువులను కోరగా 2 లక్షల టన్నుల ఎరువులు మాత్రమే కేటాయించబడినటుల శ్రీ రామచంద్రా రెడ్డిగారు తెలిపినారు. క్రిందటి సంవత్సరము కంటె యీ సంవత్సరము ఎరువుల కేటాయింపు సంతృప్తికరముగా నున్నప్పటికిని మన రాష్ట్ర అవసరాల దృష్ట్యా యీ కేటాయింపు యే మాత్రము సమంజసముగా లేదనియే చెప్పవలెను. పంచాయతీ రాజ్యస్థాపనలో మనరాష్ట్రముముందడుగు వేసినది; గ్రామీణ ప్రాంతాల వ్యవసాయక అవసరాలు ముఖ్యముగా ఆధునిక పద్ధతులలో వ్యవసాయము చేయుటకు కావలసిన పరికరాలు తగువిధముగ లభించక పోయినచో యీ పంచాయతీ రాజ్యము సంతృప్తికరమైన ఫలితాలను యివ్వగలదని అనుకొనలేము. ఇనుము, ఉక్కు తగినంతగా లభ్యముగాకపోయినచో ఆధునిక సరళి వ్యవసాయమునకు యే మాత్రమును అవకాశము ఉండజాలదు. మన రాష్ట్ర అవసరాలకు కావలసిన ఇనుము, ఉక్కును సంపాదించుటకు రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు తీవ్రముగా ప్రయత్నించి నప్పటికిని లాభము లేకపోయినదని తెలియుచున్నది. జాతీయ అభివృద్ధిమండలి సమావేశము సందర్భమున యీ విషయమును కేంద్రమంత్రి దృష్టికి తెచ్చినప్పటికిని ప్రయోజనము కలుగలేదు. మన రాష్ట్రమునకు ఇనుము, ఉక్కు కేటాయింపు వ్యవహారము మిక్కిలి అసంతృప్తికరముగా నున్నదని శ్రీరామచంద్రారెడ్డిగారు తెలిసినారు. కేటాయింపబడిన కోటా పూర్తిగా మన రాష్ట్రమునకు అందుటలేదు. మనకు కేటాయింపబడిన కోటాకూడ సంపూర్ణముగ, సత్వరముగ మనకు లభ్యము కాకపోవుట మిక్కిలి శోచనీయము. కేంద్రప్రభుత్వము యీ విషయమును శ్రద్ధగా పరిశీలించి ఆంధ్ర ప్రదేశమునకు న్యాయము కలుగునట్లు చూడవలసియుండును.

ఆంధ్ర ప్రదేశ్‌లో వ్యవసాయాభివృద్ధికి తీసుకొనబడుచున్న మరికొన్ని చర్యలను కూడ శ్రీ రామచంద్రా రెడ్డిగారు వివరించినారు. మూడో ప్రణాళికలో దాదాపు యేబది లక్షల రూపాయల ఖర్చుతో 2 లక్షల 40 వేల యకరాల భూసార పరిరక్షణ కార్యక్రమము చేపట్టబడగలదని వ్యవసాయ మంత్రిగారు ప్రకటించినారు. రాష్ట్రమున ఆహార సమృద్ధికి యీ పథకము మిక్కిలి గా ఉపకరించగలదు. ఆహార స్వయం సమృద్ధి కొరకు రెండవ ప్రణాళికలో పెట్టుకొనబడిన ధాన్యోత్పత్తి లక్ష్యమును ప్రకృతి వైపరీత్యముల వలనను, ఎరువులు సరిగాలభ్యము కాకపోవుటవలనను సంపూర్తిగా సాధించలేకపోయినామని శ్రీ రామచంద్రా రెడ్డిగారు అన్నారు. మూడవ ప్రణాళికలో యీలోటుపూరించబడగలదని భావించవచ్చును. పంటలు పాడయిపోకుండా మందులు చల్లి కాపాడుటకు మన రాష్ట్రానికి రెండు విమానాలను కొనుటకై కేంద్రము నుండి సహాయము తీసుకొనుటకు ప్రయత్నాలు జరుగుచున్నట్లు వ్యవసాయ మంత్రిగారు తెలిపినారు. వ్యవసాయ మంత్రిగారు తెలిపిన విషయాలలో మరొక ముఖ్యమైన అంశము పంటల భీమా పథకము. మన రాష్ట్రంలో పంటల భీమా పథకాన్ని ప్రవేశపెట్టుటకు ఒక చట్టాన్ని రూపొందించుటకు ప్రభుత్వం యోచిస్తున్నదని వ్యవసాయ మంత్రిగారు వెల్లడించినారు. గ్రామీణ విశ్వవిద్యాలయం బిల్లు సిద్ధముగానున్నదని శ్రీ రామచంద్రా రెడ్డిగారు తెలిపినారు. శ్రీ రామచంద్రా రెడ్డిగారి నేతృత్వమున త్వరలోనే గ్రామీణ విశ్వవిద్యాలయము స్థాపించబడగలదనిఆశించుచున్నాము; కార్యదక్షులైన శ్రీరామచంద్రారెడ్డిగారుకేంద్ర ప్రభుత్వముతో సంప్రతించి, తగిన ప్రయత్నములు కావించి రాష్ట్ర వ్యవసాయ అవసరాలను తీర్చగలరని దృఢముగా విశ్వసించవచ్చును.

అడవుల నిర్వహణ శాఖ జయంత్యుత్సవాలు

డెహరాడూన్‌లో నవంబరు 21 నుంచి ప్రారంభం

న్యూఢిల్లీ, నవంబర్ 17

భారతదేశములో అడవుల నిర్వహణశాఖ జయంత్యుత్సవాలు వచ్చే వారము జరుగుతాయి. ఈ సందర్భములో ప్రధానోత్సవము డెహరాడూన్‌లోని వనవిజ్ఞాన పరిశోధనా సంస్థ, కళాశాలలో నవంబర్ 21వ తేదీన కేంద్ర ఆహారవ్యవసాయమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ అధ్యక్షతక్రింద జరుగుతాయి. కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టరు పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్, వ్యవసాయ కార్యదర్శి శ్రీ కె. ఆర్. దాన్లే, అడవులశాఖ ఇన స్పెక్టర్ జనరలు శ్రీ వి. యస్. రావు, వివిధ రాష్ట్రాలలో అడవులశాఖ చీఫ్ కన్సర్వేటర్లు, లోగడ ఈసంస్థలో పని చేసిన స్వదేశ విదేశ వనవిజ్ఞాన శాస్త్రజ్ఞులు ఈ ఉత్సవాలకు హాజరవుతారు. ఈ సందర్భములో వనవిజ్ఞాన పరిశోధనాసంస్థ ఒక ప్రత్యేక సంచికను వెలువరించ నున్నది. ఈ ఉత్సవాల జ్ఞాపక చిహ్నముగా మొక్కలు నాటే కార్యక్రమము విద్యుద్దీపాలంకరణలు కూడ జరుగుతాయి. తంతితపాలశాఖ వారు ప్రత్యేక తపాల బిళ్ళను జారీ చేస్తున్నారు. భారతదేశములోని అడవుల మొత్తము వైశ్యాలము 274,000 చదరపు మైళ్ళు. దేశంలోని మొత్తం భూవిస్తీర్ణములో అది 22 శాతము. పాలీనా 500 మిలియనుల ఘనపుటడుగుల గట్టి కలప, 50 మిలియను ఘనపుటడుగుల మెత్తటి కలప లభ్యమవుతున్నాయి.

తొలిమలి ప్రణాళికలలో అటవీ సంపదభివృద్ధికి 28.8 కోట్ల రూపాయలు వెచ్చించ బడ్డాయి. 33,000 ఎకరాలలో పరిశ్రమలకు పనికివచ్చే కలపమొక్కలు, 55,000 ఎకరాలలో అగ్గిపెట్టెలకు పనికివచ్చే కలపమొక్కలు నాటారు. షుమారు 4 లక్షల ఎకరాల అడవిప్రాంతం పునరుద్ధంచబడింది. అడవి ప్రాంతాలలో 9,000 మైళ్ళ మొత్తము పొడవుగల రోడ్లు నిర్మించబడ్డాయి.

తృతీయ ప్రణాళికలో అడవుల అభివృద్ధికి 51కోట్ల రూపాయలు కేటాయించబడ్డాయి. అటవీ ఉత్పత్తులను పెంపొందించడమే పథకము లక్ష్యము. కొత్త మొక్కల నాటే కార్యక్రమము క్రింద 7,000 ఎకరాలలో వెదురు, టేకు, సరుకు, అగ్గిపెట్టెలకు పనికివచ్చే కలపమొక్కలు నాటబడతాయి. మొత్తము 15,000 మైళ్ళ పొడవుగల రోడ్లు నిర్మించబడతాయి. అటవీసంపద, పరిశ్రమల పెట్టుబడుల గురించి సర్వే జరుగుతుంది. మరోమూడు ప్రాంతీయ పరిశోధనా కేంద్రాలు నెలకొల్పబడతాయి. సిబ్బంది శిక్షణ విషయములో డెహరాడూన్‌లోని వనవిజ్ఞాన కళాశాలలో ఆఫీసర్ల శిక్షణ తరగతిలో చేర్చుకునేవారి సంఖ్య 85 నుంచి నూటికి, డెహరాడూన్, కోయంబత్తూరులలోగల ఫారెస్టు రేంజర్ల కోర్సులో సీట్లు 200 నుంచి 300 కూ పెంచబడతాయి. రాష్ట్రాలు 10,000 మంది క్షేత్ర సిబ్బందికి శిక్షణ సౌకర్యాలు కల్పిస్తారు. వన్యజీవజాల రక్షణకు కొత్తపథకాలు అమలు జరుగుతాయి. 5 జంతు ప్రదర్శన శాలలు, 5 జాతీయ ఉద్యానాలు, 10 వన్యమృగ సంరక్షణ కేంద్రాల స్థాపనకు మంజూరు లభించింది. అడవులలో పనిచేసేకార్మికులు, కొండజాతివారి సంక్షేమ పథకాలు కూడ అమలు జరుగ గలవు.

బ్రిటన్‌వలస నిరోధబిల్లు

కామన్స్‌సభ ఆమోదం

లండన్, నవం 17

కామన్‌వెల్తు దేశాలనుండి బ్రిటన్‌కు వలసవచ్చేవారిని పరిమితం చేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్లానునుగత రాత్రి కామన్స్‌సభవారు ఆమోదించారు. ప్రభుత్వం తలపెడ్తున్న ఈ శాసనంవల్ల ఇండియా పాకిస్తాన్ వెస్టుఇండీస్ వారే ప్రధానముగా నష్టపడగలరు.

ఈ శాసనానికి లేబర్ పార్టీ వ్యతిరేకించినా నెగ్గింది. దీనికి అనుకూలముగా 284 ఓట్లు ప్రతికూలముగా 2.0 ఓట్లు వచ్చాయి. కామన్స్‌సభ దీనిపై ద్వితీయ పరిశీలనను గూడా ప్రారంభించింది.

మెక్సికో పశ్చిమ కోస్తాకు తుఫాను

మెక్సికో, నవం 16

మెక్సికో యొక్క పశ్చిమకోస్తాకు తగిలిన తుఫానువల్ల 327 మంది చనిపోయారు, వందలాదిప్రజ ఆహారము నీరు లేకుండా బాధపడుతున్నారు. ఒక్క మెనుకోస్ పట్టణంలోనే 167 శవాలు దొరికాయి. మరో 54 శవాలు ఇతర ప్రాంతాలలో దొరికాయి.

అడవుల నిర్వహణ శాఖ జయంత్యుత్సవాలు

డెహరాడూన్‌లో నవంబరు 21 నుంచి ప్రారంభం

న్యూఢిల్లీ, నవంబర్ 17

భారతదేశములో అడవుల నిర్వహణశాఖ జయంత్యుత్సవాలు వచ్చే వారము జరుగుతాయి. ఈ సందర్భములో ప్రధానోత్సవము డెహరాడూన్‌లోని వనవిజ్ఞాన పరిశోధనా సంస్థ, కళాశాలలో నవంబర్ 21వ తేదీన కేంద్ర ఆహారవ్యవసాయమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ అధ్యక్షతక్రింద జరుగుతాయి. కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టరు పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్, వ్యవసాయ కార్యదర్శి శ్రీ కె. ఆర్. దాన్లే, అడవులశాఖ ఇన స్పెక్టర్ జనరలు శ్రీ వి. యస్. రావు, వివిధ రాష్ట్రాలలో అడవులశాఖ చీఫ్ కన్సర్వేటర్లు, లోగడ ఈసంస్థలో పని చేసిన స్వదేశ విదేశ వనవిజ్ఞాన శాస్త్రజ్ఞులు ఈ ఉత్సవాలకు హాజరవుతారు. ఈ సందర్భములో వనవిజ్ఞాన పరిశోధనాసంస్థ ఒక ప్రత్యేక సంచికను వెలువరించ నున్నది. ఈ ఉత్సవాల జ్ఞాపక చిహ్నముగా మొక్కలు నాటే కార్యక్రమము విద్యుద్దీపాలంకరణలు కూడ జరుగుతాయి. తంతితపాలశాఖ వారు ప్రత్యేక తపాల బిళ్ళను జారీ చేస్తున్నారు. భారతదేశములోని అడవుల మొత్తము వైశ్యాలము 274,000 చదరపు మైళ్ళు. దేశంలోని మొత్తం భూవిస్తీర్ణములో అది 22 శాతము. పాలీనా 500 మిలియనుల ఘనపుటడుగుల గట్టి కలప, 50 మిలియను ఘనపుటడుగుల మెత్తటి కలప లభ్యమవుతున్నాయి.

తొలిమలి ప్రణాళికలలో అటవీ సంపదభివృద్ధికి 28.8 కోట్ల రూపాయలు వెచ్చించ బడ్డాయి. 33,000 ఎకరాలలో పరిశ్రమలకు పనికివచ్చే కలపమొక్కలు, 55,000 ఎకరాలలో అగ్గిపెట్టెలకు పనికివచ్చే కలపమొక్కలు నాటారు. షుమారు 4 లక్షల ఎకరాల అడవిప్రాంతం పునరుద్ధంచబడింది. అడవి ప్రాంతాలలో 9,000 మైళ్ళ మొత్తము పొడవుగల రోడ్లు నిర్మించబడ్డాయి.

తృతీయ ప్రణాళికలో అడవుల అభివృద్ధికి 51కోట్ల రూపాయలు కేటాయించబడ్డాయి. అటవీ ఉత్పత్తులను పెంపొందించడమే పథకము లక్ష్యము. కొత్త మొక్కల నాటే కార్యక్రమము క్రింద 7,000 ఎకరాలలో వెదురు, టేకు, సరుకు, అగ్గిపెట్టెలకు పనికివచ్చే కలపమొక్కలు నాటబడతాయి. మొత్తము 15,000 మైళ్ళ పొడవుగల రోడ్లు నిర్మించబడతాయి. అటవీసంపద, పరిశ్రమల పెట్టుబడుల గురించి సర్వే జరుగుతుంది. మరోమూడు ప్రాంతీయ పరిశోధనా కేంద్రాలు నెలకొల్పబడతాయి. సిబ్బంది శిక్షణ విషయములో డెహరాడూన్‌లోని వనవిజ్ఞాన కళాశాలలో ఆఫీసర్ల శిక్షణ తరగతిలో చేర్చుకునేవారి సంఖ్య 85 నుంచి నూటికి, డెహరాడూన్, కోయంబత్తూరులలోగల ఫారెస్టు రేంజర్ల కోర్సులో సీట్లు 200 నుంచి 300 కూ పెంచబడతాయి. రాష్ట్రాలు 10,000 మంది క్షేత్ర సిబ్బందికి శిక్షణ సౌకర్యాలు కల్పిస్తారు. వన్యజీవజాల రక్షణకు కొత్తపథకాలు అమలు జరుగుతాయి. 5 జంతు ప్రదర్శన శాలలు, 5 జాతీయ ఉద్యానాలు, 10 వన్యమృగ సంరక్షణ కేంద్రాల స్థాపనకు మంజూరు లభించింది. అడవులలో పనిచేసేకార్మికులు, కొండజాతివారి సంక్షేమ పథకాలు కూడ అమలు జరుగ గలవు.

హరిజన, ఆదిమజాతి మండలుల సమావేశం

దేశీయ వ్యవహారాల మంత్రి అధ్యక్షత

న్యూఢిల్లీ, నవం 17

హరిజన, ఆదిమజాతి సంక్షేమానికి సంబంధించిన కేంద్ర సలహామండలులు వరుసగా డిసెంబరు 7, 8వ తేదీలలో ఢిల్లీలో సమావేశము అవుతాయి. కేంద్ర దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అధ్యక్షత వహిస్తారు. పాకీ పనివారికి పరిస్థితుల విచారణ సంఘము నివేదిక, విద్యార్థి వేతనాలు, చదువు నిమిత్తము అప్పుల పంపకము, మొదలయిన విషయాలను హరిజన సంక్షేమ మండలి చర్చిస్తుంది. లీగల్ వ్యవహారాలలో సహాయము, ఆదిమజాతి అభివృద్ధిబ్లాకులు పొదుపు వ్యవసాయము మొదలయిన విషయాలను గురించి ఆదిమజాతి సంక్షేమ మండలి చర్చిస్తుంది.

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతుల సంక్షేమము, ఆదిమజాతి ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన అన్నివిషయాలపై కేంద్రానికి సలహా లిచ్చే నిమిత్తము యీ మండలులు నెలకొల్పబడ్డాయి. షెడ్యూల్డు జాతులు, షెడ్యూల్డుకులాల సంక్షేమ పథకాలపై గత కొలది సంవత్సరాలుగా నెలకు సగటున రు. 150 లక్షలు ఖర్చుఅవుతున్నట్లు అంచనా. ద్వితీయ ప్రణాళికలో ఇందు నిమిత్తము సుమారు 91 కోట్లు కేటాయించగా, మూడవప్రణాళికలో దాదాపు 100 కోట్లు ప్రత్యేకించారు.

హోటల్ యజమానులకు జరిమానాల విధింపు

మున్సిపల్ మెజిస్ట్రేట్ చే

హైదరాబాదు, నవం 17

నగర మున్సిపల్ మెజిస్ట్రేట్ చే, 5 గురు హోటల్ యజమానులకు వందరూపాయల నుంచి రెండువందల రూపాయలవరకు జరిమానాలు విధించారు. జరిమానాలకు గురి అయిన ఈ 5 గురు తమహోటళ్ళను అపరిశుభ్రముగావుంచి అక్కడి ఆహారపదార్థాలు కలుషితం కావటానికి కారకులైనారని ఆరోపించబడినది. నేషనల్ హోటల్ యజమానికి రూ. 2 వందలు జరిమానా విధించబడినది. న్యూగ్రాండ్ హోటల్, ఆనందవిహార్ యజమానులకుచెరినూరురూపాయలు, సిటీ కేఫ్‌కు రూ. 120లు, గాంధీభవన్ రెస్టారెంటుకు రూ.105లు జరిమానాలువిధించబడ్డాయి.

గ్రామీణ పారిశ్రామికాభివృద్ధి

విద్యార్థులు తోడ్పడాలని మహారాష్ట్ర గవర్నర్ సలహా

లాతూర్, నవం 17

ఉద్యోగాలకై నగరాలమీద పడే బదులు గ్రామాలకువెళ్లి చిన్నతరహా పరిశ్రమల స్థాపించి గ్రామీణ ప్రాంతాలలో పారిశ్రామికాభివృద్ధికి పాటుపడాలని మహారాష్ట్ర గవర్నర్ శ్రీ ప్రకాశ సాంకేతిక కళాశాల విద్యార్థులకు సలహాఇచ్చారు

గత సాయంత్రం శ్రీ ప్రకాశ పూరణ్‌మల్ లాహుతిసాంకేతిక కళాశాల విద్యార్థుల సమావేశంలో ప్రసంగించారు.

.....

స్వతంత్ర దేశాల సంరక్షణ

యు. ఎస్. ధ్యేయమని ప్రెసిడెంట్ కెన్నడీ

సీటెల్, నవం 17

తాటస్థ్యంలోకిగాని లేక కమ్యూనిజంలోకిగాని మరికొన్ని దేశాలు పోవడాన్ని నిరోధించుటకు యునైటెడ్ స్టేట్సు కృతనిశ్చయమై ఉన్నదని ప్రెసిడెంట్ కెన్నడీ ప్రకటించాడు.

వాషింగ్‌టన్ విశ్వవిద్యాలయ శతాబ్ది ఉత్సవంలో ప్రసంగిస్తూ అమెరికా స్వతంత్ర దేశాల రక్షించగలదని, స్వాతంత్ర్యపు పరిహద్దుల రక్షణకు గౌరవప్రదమైన శాంతివిధ్వతులే మంచివని లేనిచో యుద్ధానికైనా వెనుదీసేదిలేదని ప్రెసిడెంట్ కెన్నడీ అన్నారు.

మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ కమిటీల యేర్పాటు

శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయానికి 5వేలు మంజూరు, స్థాయీసంఘం నిర్ణయాలు

హైదరాబాదు, నవం 17

శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయ భవనాన్ని విస్తృతం చేయడానికి ఆసంస్థ వజ్రోత్సవాలు జరుపుకొనుటకు రూ. 5 వేలు మంజూరు చేయవలసిందని కార్పొరేషన్ జనరల్ బాడీకి హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ స్థాయీసంఘం సిఫార్సు చేసింది.

కార్పొరేషన్ కార్యాలయ సిబ్బందికి మలక్‌పేట సిఐబి. క్వార్టర్సును వాయిదా పద్ధతిని కొనుగోలు చేయడానికి స్థాయీ సంఘం మంజూరు చేసింది. మొదటి వాయిదా మొత్తముగా 189 రూపాయలు చెల్లించవలసి వున్నది.

మున్సిపల్ కార్మిక సహకార పరపతి సంఘానికి (ప్రభుత్వ ఆమోదానికి లోబడి) రూ. 10 వేలు ఋణం మంజూరు చేయాలని కార్పొరేషన్ సభ్యులకు సూచిస్తూ స్థాయీ సంఘం ఒక తీర్మానం చేసింది. కొత్తగా నిర్మించిన వంతెనకు ఎస్పాల్టు కార్పెటెడ్ రోడ్డును నిర్మించుటకు హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ రూ.6వేలు మంజూరు చేసింది.

10 స్పెషల్ కమిటీల నియామకం

కార్పొరేషన్‌కు సంబంధించిన వివిధ పనులను గమనించడానికి 10 స్పెషల్ కమిటీలను హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ మొన్న యేర్పాటు చేసింది.

ఈ ప్రత్యేక సంఘాలలో యితెహాదుల్ ముస్లిమీన్ సభ్యులకు స్థానం కల్పించలేదు. వీటిలో సోషలిస్టు సభ్యుడు శ్రీ దేవేంద్రపూరి గోస్వామియునైటెడు సిటిజన్సుకమిటీకి చెందిన యిద్దరుసభ్యులు శ్రీయుతులు బక్వర్ ఖాన్, జహేందర్ అలీ, మజ్లిస్ సంస్థలో తిరుగుబాటు చేసిన సభ్యులలో కలుపుకొని కొందరు స్వతంత్ర సభ్యులకు స్థానం కల్పించబడింది.

రిరిఫ్ కమిటీలో మేయర్, డిప్యూటీ మేయర్, స్థాయీ సంఘ అధ్యక్షుడు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ యం.ఆర్. శ్యామారావు సభ్యులుగా వుంటారు సమన్వయసంఘంలో స్పెషల్ కమిటీల అధ్యక్షులు సభ్యత్వం కలిగి వుంటారు. స్పెషల్ కమిటీ అధ్యక్షులు అడ్‌హాక్ కమిటీల సభ్యులు టి.ఎ లు పొందే వీలు కల్పించలేదు.

"వర్క్సుకమిటీ" శ్రీయుతులు గులాంయాజ్‌దాని, కె.ఆర్.అబ్బయ్య, యం.ఆర్. శ్యామారావు, ద్వారకాదాస్, బన్సీలాల్ గుప్త, శ్రీమతి అనిసాఫాతిమా, శ్రీమతి ఆశాదేవి, శ్రీ బి యం.రాజ్, శ్రీబి మాణిక్యం, శ్రీ శివయ్య, శ్రీయాదగిరి, శ్రీ వైయంకయ్య, శ్రీ సర్వేశ్, శ్రీరామచందర్, మహేందర్‌కర్, శ్రీగణేశ్ సింగ్ (స్వ), శ్రీయం బషీర్ (స్వ), "అక్కౌంట్స్ కమిటీ- శ్రీయుతులు రామలింగం, పి. బాల్‌రాం, యం. ఆర్. శ్యామారావు, ఎన్. లక్ష్మీనారాయణ, నరసింహాచార్యులు, యం.స్వామి (ఎస్సీ), జి. అబ్బయ్య, అబూబేకర్, భద్రం గుప్త, కాశీరాం, యు.కె రంగనాయకులు, జి. అచ్చయ్య యం, వెంకటేశం, అనంతరెడ్డి (స్వ), కుమార్ (స్వ), "మార్కెట్ లైసెన్సులు- చౌకదుకాణాలు కమిటీ"- శ్రీయుతులు రాంరావు డోకె, బి. మహంకాళి, ఎర్రం రంగనాయకులు, అబూబేకర్, కె. ఆర్. అబ్బయ్య, జి. అబ్బయ్య, రామలింగం, సత్యనారాయణ శాస్త్రి, రామయ్య జోషి, శ్రీమతి ఆశాదేవి, శ్రీ కాశీరాం, శ్రీ ఎస్. ఎం. జి లానీ, శ్రీరాజ్ గోపాల్, వై.వెంకయ్య, శ్రీసర్వేశ్, సి.వి.ఆర్. రెడ్డి, (స్వ), హెల్తుకమిటీ: శ్రీయుతులురంజిత్ సింగ్, సత్యనారాయణశాస్త్రి, వి. బాల్‌రాం, ఎస్. యాదగిరి, రాజగోపాల్, రామయ్య జోషి, శ్రీమతి అనిసాఫాతిమా, శ్రీ శంకర్ సింగ్ వర్మ, శ్రీ బి. మహంకాళి, శ్రీమతి కుముదినీదేవి, శ్రీ రామచందర్ మహేందర్‌కర్, శ్రీ జి. బాబూరావు (స్వ), శ్రీ టి. అంజయ్య (స్వ), శ్రీ జి. గండయ్య (స్వ), శ్రీగోకుల్ చంద్ (స్వ) శ్రీ హనుమంతరావు (స్వ), విద్యా ప్రచార సంఘం-శ్రీయుతులు భద్రంగుప్త, బి. ఎం.రాజ్, రంజిత్ సింగ్, భీష్మదేవ్, శ్రీమతి కున్వర్ రాణి, రామ్‌రావు డోకె. శ్రీ జె వి. వెంటయ్య, శ్రీమతి లీలావతీనాథన్, శ్రీ పి రేశం, మొహిసిన్ బేగ్ (స్వ), శ్రీ జి. గండయ్య, ఎ. వెంటయ్య (స్వ) శ్రీ ఎస్. శంకరయ్య (స్వ), శ్రీ పి.ఈశ్వరయ్య (స్వ), శ్రీ బఖర్ ఖాన్ (యు.సి సి.) లా, లేబర్ కమిటీ, శ్రీమతి కున్వర్ రాణి, శ్రీ యం. ఈశ్వరయ్య, శ్రీ యం. బాబూరావు, శ్రీరాజ్‌లింగయ్య, శ్రీ జయాచారి, శ్రీయం. వెంకటేశం శ్రీ జె.బాబయ్య (స్వ), శ్రీ సి.నరసింహ (స్వ), జహేందరులతీఖాన్ అఫ్సర్, (యు. సి. సి.), జమీల్ అహ్మద్ బేగ్ (స్వ), ఇంప్లిమెంటేషన్, ప్లానింగ్ కమిటీ;- శ్రీయుతులు శంకర్

వాణిజ్య వ్యవహారాలు

మెసర్స్ కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412

హైదరాబాద్, నవంబర్ 17
(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్లు బియ్యం	57-00 61-00
గుజ్జులు	62-00 64-00
నెం 19 నెంబర్లు	50-00 60-00
దొడ్డు బియ్యం	47-00 48-50
గర్కులు	50-00 51-00
బాసకరాంలు	52-00 62-00
బంగారుతీగెలు	67-00 68-50
గొట్టెబియ్యం	42-00 45-00
24 నెంబర్లు	69-00 71-00
ఎస్.కె.కె. బియ్యం	60-00 71-00
కొత్తసాంబర్లు	70-00 80-00
పాతసాంబర్లు	71-00 80-50
కుసుమ బియ్యం	61-00 62-50
పచ్చజొన్నలు	26-00 29-50
చట్టిజొన్నలు	34-00 36-75
తెల్లజొన్నలు	37-00 40-75
పసుపు	122-00 127-00
కందులు పెద్దవి	46-00 49-50
కందులు చిన్నవి	41-00 44-00
మినుములు	56-00 59-25
సెనగలు	44-00 49-00
పెసలు	37-00 41-00
పులవలు	30-50 31-00
తెల్లం	29-00 42-00
మిరపకాయలు	100-00 170-00
చింతపండు	85-00 125-00
వుల్లిగడ్డ	15-00 19-00
యెల్లిగడ్డ	98-00 105-00
తెల్ల నువ్వులు	102-00 108-00
ఆముదాలు	62-00 68-00
ధనియాలు	67-00 71-00
కుసుమలు	45-00 47-50
యిలాతిపల్కు-పెద్దది	101-00 105-00
యిలాతిపల్కు సం॥18	70-00 73-00
బన్నిగోధుమలు	57-00 63-00
శర్బతి గోధుమలు	50-00 55-00
పత్తిగింజలు	33-00 38-00
కందిపప్పు పెద్దది	70-00 72-00
కందిపప్పు చిన్నది	59-00 61-00
సెనగపప్పు	50-00 58-00
మినుపపప్పు	77-00 79-00
పెసరపప్పు	57-00 59-00
పల్కునూనె 10 కిలో	18 12
కల్నివిండి	23-75 24-00
అనుములు	37-0-0 40-00

ఈప్రకారము యీరోజు అయిన ధరలువ్రాయించినాము.

మరణించినవాది యొక్క న్యాయమైన ప్రతినిధులకు సమన్లు
(016, నిబంధన 4 సి. పి. సి)

ఖమ్మం సబ్ జడ్జి కోర్టులో

ఐ. ఎ. నెం. 212/60

నున్న వీరమ్మ మరియు తదితరులు: వాదులు
మరియు
నున్న తిరుపయ్య మధ్యన
నున్న తిరుపయ్య తండ్రి...వ్యవసాయదారు నివాసం ప్రొద్దుటూర్ ఖమ్మం తాలూకా.

నున్నా ముత్తమ్మ వాది ఈకోర్టులో సూట్ దాఖలుపరచి మరణించి యున్నందున, పై వాది నెం. 1 చే మరణించినట్టి జెట్టి ముత్తమ్మ తరఫున మీరు న్యాయసమ్మతమైన ప్రతినిధిఅని దరఖాస్తు పెట్టబడియున్నందున వారి తరఫున మీరు వాదిగా వుండగలరని కోరనైనది. నున్నా వీరమ్మ.

కావున మీరు యీ కోర్టులో 25-11-1961 ఉదయం 11-00 గం. హాజరయి పైన పేర్కొనబడిన కేసును నిర్వహించు కోగలరనియు లేని యెడల పై కేసును మీ పరోక్షమున విచారణ జరిపి తీర్మానము జరుప బడునని తెలియజేయనైనది.

ఇట్లు
కె. వి. సుబ్బా రావు
వాది తరఫు అడ్వొకేట్.

నేడే ప్రారంభం

మా ఆవరణలోని మొదటి అంతస్తులో
అదనపు బార్ అండ్ రెస్టారెంట్
అతిథుల ధరలు * పరిశుభ్రముగా, గౌరవనీయమైన సేవచేయబడును.

శావయ్
రెస్టారెంట్ & బార్

Saba. గన్‌ఫౌండ్రి, ఫోన్: 95628 హైదరాబాద్ (ఆం-ప్ర)

2వ సంయుక్త వారము!
కమల్ బ్రదర్స్

అనుమానం (తెలుగు)

తా॥ పద్మిని, శివాజీగణేశన్, ఎమ్. ఎన్. రాజం.

చిత్రా- సికింద్రాబాద్

ఆటలు:- 2-45, 6-15 మరియు 9-30

లక్ష్మి తీరందాజ్ హనుమాన్ రాజరామేశ్వర్
వరంగల్ గుల్బర్గా మహబూబ్‌నగర్ నిర్మల్

—కర్నాటక ఫిల్మ్స్ విడుదల.

బాలల దినోత్సవము

నారాయణగూడా బహుళార్థ సాధక బాలికోన్నత పాఠశాలలో

హైదరాబాదు, నవం 17

నారాయణగూడా బహుళార్థ సాధక బాలికోన్నత పాఠశాల విద్యార్థినీ సంఘ ఆధ్వర్యమున పైపాఠశాల విద్యార్థినులు 13, 14 వ తేదీలలో బాలల దినోత్సవాన్ని జరుపుకున్నారు. నవంబరు 13వ తేదీని విద్యార్థినీ సంఘమునారు "స్వయం పరిపాలనా దినము" జరుపుకున్నారు. ఆ దినము పాఠశాలకార్యక్రమమంతయు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 4 గంటలవరకు విద్యార్థినీ బృందము చేతనే నడుపబడినది. విద్యార్థినులే ప్రిన్సిపాలు, ఉపాధ్యాయినులు, కార్యాలయోద్యోగులు, ప్యూన్లు ఆయాలుగా వ్యవహరించిరి. వీరి దక్షతను పరిశీలించి ఆయాశాఖలలో ఉత్తములుగానిర్ణయింపబడినవారికి ప్రథమ, ద్వితీయ బహుమతులు ఇవ్వబడెను.

వ్యాయ నిర్ణేతలుగా శ్రీమతులు టి. సులోచన, ఎం. ఎ. వెంకట్రామా రెడ్డి మహిళా కళాశాలోపన్యాసకురాలు, 2 పి.కనకదుర్గ బి ఎ. బి ఇ.డి. తల్లిదండ్రుల సంఘసభ్యురాలు, 3. వి. రాధ, యం.ఎస్.సి. ప్రభుత్వమహిళా కళాశాలోపన్యాసకురాలు, 4 జి. యస్.ఆర్. కోమలవల్లి, బి. ఎ. బి ఇ.డి., పాఠశాలోపాధ్యాయిని, 5 హెచ్-ఆగస్టిన్, బి.ఎ ఎల్. టి పాఠశాలోపాధ్యాయిని 6 శ్రీ యుతులు యస్. కృష్ణారావు కోఆర్డినేటర్ ఎక్సటెన్షన్ శాఖ 7. సి. ఎ. చారి వివేకవర్ధని పాఠశాల ప్రధానోపాధ్యాయులు. 8 రాజమల్లారెడ్డి బి. ఎ బి.ఇ.డి. ఆంధ్ర విద్యాలయం చిక్కడపల్లి ప్రధానోపాధ్యాయులు.9.వెంకటరామన్ ఎం.ఎ. ఆల్ సెయింట్స్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు వ్యవహరించిరి. ఈక్రింది బాలికలు బహుమతులకు అర్హులు గా నిర్ణయింపబడిరి. నుకన్య బి, శ్రీమతి యస్, ప్రమీల హైస్కూల్, శాంత ఎ. (శ్రీమతి జి. యస్ ఆర్. కోమలవల్లి) హైస్కూల్. యోగనాంచారమ్మ వి. (శ్రీమతి పి. హేమారాణి), హైస్కూలు విజయలక్ష్మి, హెచ్. యస్. (శ్రీమతి బెంజమిన్) మిడిల్ స్కూల్. చిత్రలేఖ కె. (శ్రీమతి టి. సుందరమ్మ) మిడిల్ స్కూల్, కల్పలత కె. (శ్రీమతి కె. యల్. ప్రసన్నం), ప్రైమరీ స్కూల్, అన్నపూర్ణ ఎస్. కె. (శ్రీమతివి.శశిరేఖ). ప్రైమరీస్కూలు స్వర్ణలత, కె.(ప్రధానోపాధ్యాయురాలు)రాణిప్రమీల(సూపర్ వైజరు), విజయకుమారి,ఎం.ముత్యాలమ్మ ఆయా. జయంతి, (రామక్క) ఆయా.

14వ తేదీని పాఠశాలయందే ఉత్సవము జరుపబడినది. ఈ సభకు విద్యార్థినీసంఘ అధ్యక్షురాలైన కుమారి నాగమణి అధ్యక్షతవహించినది.

రిజర్వు పోలీసు సబ్ ఇన్స్పెక్టర్లు

గరిష్ఠ వయఃపరిమితి హెచ్చింపు

హైదరాబాదు, నవం 17

ఎస్. ఎస్. యల్. సి స్థాయిలో గ్రూపు 4వ సర్వీసులో నియామకానికై అభ్యర్థుల గరిష్ఠ వయఃపరిమితిని 25 సంవత్సరాల నుండి 21 సంవత్సరాలకు తగ్గిస్తూ, యీ నిర్ణయాన్ని 1964 జూలై 1 వ తేదీనుండి అమలు చేస్తారని ప్రభుత్వం లోగా ప్రకటించింది. దీనిని పునఃపరిశీలించినతర్వాత పోలీసు రిజర్వు సబ్ యిన్స్పెక్టర్ ఉద్యోగాలలో పట్టభద్రుల నియామకాన్ని ప్రోత్సహించడానికైగరిష్ఠవయఃపరిమితిని 28 సంవత్సరాలకు హెచ్చించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. శరీర పుష్టత విషయంలో పోలీసు సబార్డినేటు సర్వీసులో సబ్ ఇన్స్పెక్టర్ల నియామకానికి వర్తించే నియమాలే వీరికి కూడా వర్తిస్తాయి. కాబట్టి యీవయఃపరిమితి హెచ్చింపు అవసరమైంది. యీ మార్పు కూడా 1964 జూలై 1వ తేదీనుండి అమలులోకి వస్తుంది.

ఎలిజబత్‌విల్‌లోని బాలూబా శరణార్థులు

కటాంగా విదేశాంగ మంత్రి హెచ్చరిక

బ్రసెల్స్, నవం 17

సమితి దళాలు కటాంగాపై దాడి చేసే పక్షంలో ఎలిజబత్‌విల్లిలోని సమితి క్యాంపుల్లోగల 50 వేల బాలూబా కాందిశీకుల నిర్దాక్షిణ్యంగా కటాంగా సైన్యాలు నిర్మూలించగలవని కటాంగా విదేశాంగమంత్రి ఎవరిస్టె కించా తెలిపారు.

వారం రోజుల క్రితం బాలూబా తెగలవారు ఆక్రమించుకున్న ఉత్తర కటాంగాలోని ఆల్బర్టువిల్లిలో ఐరోపియన్‌లు ఎవరూ లేరట.

కేశవమెమోరియల్ బాలికా పాఠశాల విద్యార్థిని, కుమారి ఇ. భుజంగమణి ప్రధాని నెహ్రూను గురించి నాట్లాడినది. పాఠశాల విద్యార్థిని కుమారి వి. స్వరాజ్యలక్ష్మి నిర్బంధ ఉచిత ప్రాథమికవిద్య, (కేవ పంచవర్ష ప్రణాళికలు)ను గురించి ఉపన్యసించినది. కె. అరవింద, వి.వెంకటరమణ. ఎం. గీత, సి. విజయలక్ష్మలు కూడ ప్రసంగించిరి. విద్యార్థినీ సంఘ కార్యదర్శిని వందనసమర్పణ కావించినది. విద్యార్థినులకు మిఠాయిలు పంచిపెట్ట బడినవి. వినోద కార్యక్రమానంతరము జనగణమనతో సభ ముగిసినది.

సుల్తాన్ బజారు ఉన్నతపాఠశాల

సుల్తాన్‌బజారు ఉన్నత పాఠశాలలో 14 వ తేదీన తెలుగు సారస్వత సమితి పక్షమున విద్యార్థులు నెహ్రూ జన్మదినోత్సవమును జరిపిరి. దానికి శ్రీదూపాటి వరదాచార్యులుగారు అధ్యక్షత వహించిరి. తెలుగు సారస్వత సమితి అధ్యక్షుడు కె. జనార్దన్ 11వ తరగతి బి విద్యార్థి భారతీయుని ముఖ్యమైన పండుగలలో నిదియొకటి అనెను. నెహ్రూ మనదేశపు సాంప్రదాయములకు విలువనిచ్చెనెను. విద్యార్థి సంఘాధ్యక్షుడు బి. వివేకానందార్య(11బ)విద్యా సంస్థలుఅన్నియు నిన్ననే హైదరాబాదు నగరములోని గోషామహాల్ స్టేడియములో శ్రీ నెహ్రూజయంతినిజరుపుకొనెనువిద్యార్థిఅభ్యుదయమే దేశాభ్యుదయమనియు విద్యాలయములకు పోవు హరిజన విద్యార్థులు వెనుకబడినవి ప్రభుత్వ సహాయమునే దృష్టియందుంచుకొనక విద్యా విషయము గుర్తింపవలయునని ఉపన్యసించెను. కె. మురళీధర్ టి. ముత్తయ్య, డి. రామకృష్ణారావు, జి. ఎమ్.కె. గాంధీ విద్యార్థులు ఉపన్యసించిరి. శ్రీప్రధానోపాధ్యాయుల వారిసందర్భమునతమఅమూల్యమైన సలహాలతో గూడిన ఉపన్యాసమొసంగిరి. అధ్యక్షులు కూడా విద్యార్థులు శ్రీనెహ్రూను ఆదర్శముగ నుంచుకొని నడుచుకొనవలయునని రి. విద్యార్థి సంఘాధ్యక్షుని ధన్యవాదములతో సభ ముగింపబడెను.

నిలోఫర్ ఆసుపత్రిలో

బాలల దినోత్సవం

1961 నవంబరు 14 వ తేదీన నిలోఫర్ ఆసుపత్రిలో బాలల దినోత్సవాన్ని వైభవంగా జరిపారు. రిజాబ్ పాథమిక పాఠశాల బాలలు వైద్యశాఖ డైరెక్టరూ, ఆసుపత్రి సూపరింటెండెంట్లకు, గౌరవ వందనం సమర్పించారు. ప్రారంభంలో బాలల విచిత్ర వేషధారణ పోటీలు జరిగాయి ఆసుపత్రి బాలలు యితర పాఠశాలల బాలలు నాట్యగానప్రదర్శనమిచ్చారు. విచిత్ర వేషధారణపోటీలోనూ, ఇతర వినోద కార్యక్రమాలలోను పాల్గొన్న వారికి శ్రీమతి కొండా లక్ష్మి బాపూజీ బహుమతులు అందజేశారు. వినోద కార్యక్రమాలతర్వాత దాదాపు 600 మంది బాలలకు మిఠాయి పంచిపెట్టారు. యీసందర్భంలో ఒక ప్రైవేటు సంస్థ 3200 మోతాదుల పోలియో (పాల్కు) మందును విరాళంగా ఇచ్చింది. ఆసుపత్రి సూపరింటెండెంటు లాంఛనప్రాయంగా దానిని స్వీకరించారు. ఇంకొక సంస్థవారు రూ. 25 లు నిరాశంగా ఇచ్చారు.

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

ఆదివారం నవంబరు 19

4 కి.మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, 6.55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 "అమరవాణి" (విజయవాడ నుండికిలే), 7-45 గోవిందరావ్ దంతాలే: ఖయాల్ లలిత్, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్కెట్యూన్స్, 8-35 సుబ్బన్న సంగీత్, 8-45 పిల్లలకుపాటలు, 9-00 "బచ్చోంకేలియే" 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 10-45 క్రికెట్ వ్యాఖ్య, 12-45 చిత్రజగత్, 1-00 రంగవల్లి, 1-45 విరామ సంగీతం, 1-50 తె-వా, 2-00 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్,2-10 ఉ-వా, 2-20 బాల వినోదం, 3-00 లయతప్పిన మనుష్యులు నాటికరచన: టి. గోపీచంద్ హనీమూన్ కాపేజీ నాటిక ఉర్దూ మాతృక డా॥ హసన్, 4-00 క్రికెట్ వ్యాఖ్య. 5-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 "నగరవాణి", 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు, 7-30 నాటిక (హిందీ). 8-00 చిత్రసీమ, 8-30 గోవిందరావ్ దంతాలే: ఖయాల్, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఆంగ్లంలో, 9-45 గోవిందరావ్ దంతాలే: ఖయాల్, 10.00 ఎ. ఐ. ఆర్. వాద్య బృందం, 10.30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ఎ వలె, 8-30 కె. పుష్ప పి. కుప్పుస్వామి:వయొలిన్ అట్లూరి వెంకటేశ్వరరావు, మృదంగం, 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 10-45 హైదరాబాద్ ఎ వలె, 12-10 శాస్త్రీయ సంగీతం, 2-20 హైదరాబాద్ ఎ వలె, 5.00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 కె. పుష్ప, 8-00 హైదరాబాద్ ఎ వలె, 8-30 ఢిల్లీనుండి రిలే, 9-00 అం-వా, 9-15 ప్రాంతీయ సేన రూపకం (విజయవాడ నుండి రిలే), 9-30 హైదరాబాద్ ఎ వలె, 9.45 వీరేశలింగం యుగము నాటిక రచన: విశ్వనాథ సత్యనారాయణ, 10-15 హైదరాబాద్ ఎ వలె 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357. 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-3 శుభోదయం, 6-35 భక్తి రంజని: 6-55ప్రసార విశేషాలు, 7-00 తె.వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి సంస్కృత కార్యక్రమం. 7-45 త్యాగరాజ కృతి సమామ్నాయం ఎస్. గోపాల రత్నం, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 పాల వెల్లి చిన్న పిల్లల కార్యక్రమము, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 వి. సూర్యకాంతం: వీణ. 1-00 బడేగులాం అలీ ఖాన్, 1-30 లలిత సంగీతం:పి.వి.సుబ్బులక్ష్మి, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

3-00 హైదరాబాద్ వలె, 4-00 వాతావరణ సూచన,ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు,6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 కల్పలత శ్రోతలు కోరినపాటలు,8-00 ఎన్.సి.హెచ్. సత్యనారాయణ, ఎ. రామస్వామి: వయొలిన్, కె, హనుమంతరావు: మృదంగం, 9-00 అం-వా, 9-15 ప్రాంతీయ సేన రూపకం రచన వి. శివరామారావు, 9-30 ఢిల్లీ నుండిరిలే,9-45వీరేశ లింగంయుగము నాటిక (హైదరాబాదు నుండి రిలే). 10-15 వి సూర్యకాంతం:వీణ, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

కైరో ప్రెసిడెంట్‌కు టిటోరాక

కైరో, నవం 17

ప్రెసిడెంట్ నాసర్ మరియు ప్రధాని నెహ్రూతో సంప్రదింపులు జరుపడానికి ప్రెసిడెంట్ టిటోరేపు ఇక్కడికి వస్తున్నాడని అధికార వర్గాలు ధ్రువపరచాయి,

ప్రదర్శన నిర్వహణ విధానాలు

ప్రదర్శనల పాత్రపై గోష్ఠి

న్యూఢిల్లీ, నవం 17

కేంద్ర సమాచార, రేడియో మంత్రిత్వ శాఖ తాలూకు అడ్వర్టైజింగు దృశ్య ప్రచార శాఖ డైరెక్టరు కార్యాలయమువారు నవంబరు 15న ప్రదర్శనల నిర్వహణ విధానం, వాటి పాత్ర అన్న విషయముపై ఏర్పాటు చేసిన గోష్ఠికి ప్రణాళికా రచనా సంఘము సభ్యుడు శ్రీ టి. ఎన్. సింగ్ ప్రారంభోత్సవము చేశారు. ఫెడరల్ జర్నల్ రిపబ్లిక్‌కు చెందిన డాక్టర్ జార్జి లిప్టిమియర్ ప్రదర్శనలకు వాస్తు విషయక సమూనాలు అన్న విషయముపై రచించిన పరిశోధనా వ్యాసము ఆయన రాకాలనందున శ్రీ కాట్రెన్ చదివారు. ఆ సమావేశానికి అడ్వర్టైజింగు, దృశ్యప్రచారశాఖ డైరెక్టరు శ్రీ ఎల్. ఆర్. సాయం అధ్యక్షత వహించారు. ఆ వ్యాసములో ప్రదర్శనలు నాలుగుతరగతులక్రింద విభజించబడ్డాయి. శ్రవ్యదృశ్య పరికరాలు, సమాచారము ప్రదర్శించే పద్ధతి అన్నింటికంటె సూక్ష్మమూ, సులభమూ అయినపద్ధతి. వ్యాపారసంస్థలు పాల్గొనే ప్రదర్శనలు, అంతర్జాతీయ ప్రదర్శనములోని పెద్దపెద్ద శాలలూ, పెద్ద తరహా క్రిందికి వస్తాయి. ఇంక ప్రదర్శన సామగ్రి సమూనాల విషయంలో వీలయినంత వరకూ ఆడంబర రహితముగా వుండాలనీ పరికరాలను బట్టి ప్రేక్షకులకు కూడా ఆకర్షకముగా వుండాలనీ కూడా సూచించారు.

తర్వాత జరిగిన చర్చలో కేంద్ర వాణిజ్యపరిశ్రమల మంత్రిత్వ శాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీమతి ప్రేమ్ జోహారే భారత ప్రభుత్వము విదేశాలలో నిర్వహించిన వాణిజ్య ప్రదర్శనలను వివరించారు. ప్రదర్శనలు చూడడానికి వచ్చే పామరులకు అక్కడి విషయాలను వివరించే ప్రవీణుల కొరతను గురించి శ్రీమతి జోహారీ, రాజస్థాన్ ప్రభుత్వ సమాచార శాఖ డైరెక్టరు శ్రీ ఆర్. ఎన్. భట్ పేర్కొన్నారు. ప్రతి శాలలోనూ సమాచార విభాగము వుండాలని శ్రీ భట్ సూచించారు. ప్రదర్శన నిర్వహణలో పాల్గొనే సమాచారశాఖ సిబ్బంది ప్రత్యేక శిక్షణపొందాలని శ్రీ గాడ్రెజ్ అన్నారు.

జర్మన్, ఫెడరల్ రిపబ్లిక్ నుంచి 24 మోటారువాహనాలు ఇప్పుడు పశ్చిమ ఆఫ్రికకు వెడుతున్నాయనీ, అవి చాలా పుయోగకరమైనవనీ డాక్టరు లిప్ మియర్ తమ వ్యాసములో పేర్కొన్నారు. భోర్డు ధర్మసంస్థ, ఆధునిక కళల మ్యూజియము నిర్వహించిన సంచార ప్రదర్శనలను గురించి శ్రీ ఎ. పి. శాన్విండి వివరించారు.

ఒక్కొక్క రాష్ట్రము నుంచి ఒక్కొక్క మోటారు శకటం చొప్పున నేకరించి సంచార మోటారు దళాన్ని సమర్పించి దేశమంతటా పర్యటించడానికి భారతప్రభుత్వము ఏర్పాటు చేయాలని భట్ సూచించారు. కొన్ని ప్రత్యేకపద్ధతులవిషయాలలోవ్యాపార సంస్థలు కూడా ఆ పద్ధతిని అనుసరించవచ్చన్నారు. సభవారు యీ ప్రతిపాదనను బలపరిచారు.

వర్తకాన్ని పెంపొందించి మార్కెట్లను ఏర్పర్చడానికి ప్రదర్శనలు తోడ్పడతాయన్న సూత్రాన్ని పారిశ్రామికముగా అభివృద్ధి చెందిన దేశాలు అంగీకరించాయనీ, భారత దేశానికి స్వాతంత్ర్యము వచ్చిన తరువాత ఏర్పాటు చేసిన ప్రదర్శనలు ప్రయోజనకరముగావున్నాలక్ష్యాన్ని పూర్తిగా సాధించలేక పోయాయనీ, శ్రీ ఎ. పి. శాన్విండి వాస్తు సమూనాలు, ప్రదర్శనలు అన్న విషయంపై రచించిన వ్యాసములో పేర్కొన్నారు.

తరువాత అధ్యక్షుడు చర్చను ప్రారంభిస్తూ వాస్తుశాస్త్రజ్ఞుడు ఇచ్చిన అంశం ఆధారంగా సమూనా తయారుచేయాలా లేక తాను యథేచ్ఛగా తయారు చేయవచ్చునా అని ప్రశ్నించారు. ప్రదర్శనలశాలల సమూనాలు తయారు చేసేముందు వాస్తుశాస్త్రజ్ఞులు, కళావేత్తలు కలిసి విషయాన్ని చర్చించుకోవాలని, శ్రీ సర్దిష్‌సింగ్ గరివార్ సూచించారు. ప్రేక్షకులను ఎక్కువగా ఆకర్షించడానికి వినోదము, ఆకర్షణలు విశేషంగా వుండాలని శ్రీ ఆర్. ఎన్. భట్ సూచించారు.

జెకోస్లావేకియా ప్రతినిధి శ్రీ మానెక్ మాట్లాడుతూ ప్రదర్శన ప్రణాళిక ప్రదర్శనకు ఎంతో ముందుగానే వేసుకోవాలన్నారు. చర్చను ముగింపచేస్తూ, ప్రదర్శనల శాలూకు ప్రణాళికలు ఎంతో ముందుగానే తయారుచేసుకోవాలనీ వాస్తుశాస్త్రజ్ఞులు సమూనాలు తయారు చేసేటప్పుడు అన్ని విషయాలూ దృష్టిలో ఉంచుకోవాలనీ, వినోదానికి కూడా ప్రాముఖ్యము వుండాలి గాని అదితగిన మోతాదులో వుండాలనీ అధ్యక్షులు చెప్పారు.

రాకపోకలు

మార్పు చేయబడిన కార్యక్రమం ప్రకారం దేవాదాయ సమాచారశాఖల మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి. నవంబరు 21 వ తేదీన ఏలూరు నుండి రైలుదేరి విజయవాడకు వెళ్లారు. 22వ తేదీ ఉదయం తెనాలి చేరుకుంటారు. వారు గుంటూరులో కూడా పర్యటించి 24 వ తేదీ మధ్యాహ్నము 12 గంటలకు హైదరాబాదుకు తిరిగి వస్తారు.

పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నవంబరు 18వ తేదీ రాత్రి 8-15 గంటలకు బయలుదేరి నెల్లూరు వెళ్ళుతారు. అక్కడినుండి కావలి కాలువ పథక ప్రారంభోత్సవములో పాల్గొనేందుకుగాను సంగంకు వెళ్ళుతారు. కావలిని సందర్శించి 19వ తేదీ ఉదయం 5-15 గంటలకు హైదరాబాదుకు తిరిగి వస్తారు.

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయసంఘం సమావేశాలు

హైదరాబాదు, నవం 17

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం సమావేశాలు హైదరాబాదు శాసన సభా భవనంలోని అసెంబ్లీ హాలులో నవంబరు 10, 11, వ తేదీలలో శ్రీ కె. అచ్యుతరెడ్డి అధ్యక్షతన జరిగాయి. స్థానిక పరిపాలన, ప్రజారోగ్య అంశాలకు సంబంధించిన ఉపసంఘం 1960 వ సంవత్సరపు హైదరాబాదు హౌసింగ్ బోర్డు (ఆంధ్రప్రదేశ్ విస్తరణ, సవరణ) బిల్లుపై సమర్పించిన నివేదికను యీ సమావేశం లో కొన్ని సవరణలతో ఏకగ్రీవంగా ఆమోదించారు.

తెలంగాణా సర్వీసులపై విడుదల చేయబడిన "శ్వేత పత్రము" నకు సంబంధించిన ఉపసంఘం సమర్పించిన ప్రథమ, తృతీయ అనుబంధ నివేదికలను కూడా యీ సమావేశంలో ఏకగ్రీవముగా ఆమోదించారు.

రాష్ట్ర కేంద్ర గ్రంథాలయానికి నూతన గ్రంథాలు

హైదరాబాద్, నవంబర్ 17

ఆంగ్లం:- 1. మేన్ మీట్స్ డాగ్. కొరాడ్ జగ్ లోరెన్స్. 2.పాలిటిక్స్ అండ్ దిపొయెట్. ఎఫ్ ఎం.టాడ్. 3. ఎడ్వాంచర్స్ ఇన్ సైన్స్, ఎస్.బి సి.బ్రూక్స్ 4 ది పార్టింగ్ ఆఫ్ దవే. హోమ్స్ వెల్క్. 5 మార్గరెట్ బికమ్స్ ఎడాక్టర్-జాన్ లివింగ్‌స్టన్ ఒవెన్స్.

తెలుగు:- 1. రవీంద్రప్రతిభ.మాస్టి వెంకటేశ అయ్యంగార్, 2. మాకూ ఉన్నాయి స్వర్గాలు. గోపీచంద్, 3. నా దివ్యస్మృతులు దరిసిచంద్రయ్య 4. కట్నం కోరని కల్యాణం.సోమంచి యజ్ఞన్న శాస్త్రి.

నేపాల్‌లో భారతీయ పత్రికలు

కాట్మాండు క్రొత్త చర్య

కాట్మాండు, నవం 17

నేపాల్‌లోకి వచ్చే అన్ని వార్తా పత్రికలపై నేపాల్ ప్రభుత్వము సెన్సార్ షిప్ విధించింది. నేపాల్‌కు ఎక్కువ భారతదేశపు వార్తా పత్రికలు వస్తాయి. ఈ విదేశీ వార్తాపత్రికల వేనినయినా పరిశీలించి కాట్మాండు మేజిస్ట్రేటు ఒప్పు చేయవచ్చును లేక విడుదల చేయవచ్చును.

బెరియాపథ 1953 లో జరిగిందట

బ్రిటిష్ పత్రికల కథనం

లండన్, నవం 17

స్టాలిన్ మరణానంతరము పదభ్రష్టుడుగా చేయబడిన బెరియా క్రెమ్లిన్‌లో చంపబడినాడని బ్రిటిష్ వార్తా పత్రికలు తెలుపుతున్నాయి.

స్టాలిన్ మరణానంతరం 1953లో క్రెమ్లిన్‌లో ఒక సమావేశము జరిగిందని దానిలో బెరియా కృశ్చేవుపై తుపాకి తీశాడని కృశ్చేవు అతనితో కలియబడగా ఇప్పటి ఉపరక్షణమంత్రి అగు మార్షల్ కిరిల్ ఎఫ్ మాస్కాలెంకో సబ్ మెషిన్ గన్‌తో కాల్చి చంపాడని చెప్పబడుతున్నది.

కేరళ స్పీకర్ ఎన్నిక

వచ్చే శాసన సభ సమావేశంలో జరుగుతుందని శ్రీ పిళ్లై

త్రివేండ్రమ్, నవం 17

సి హెచ్. మహ్మద్ కోయా రాజీనామావల్ల స్పీకర్ స్థానానికి ఏర్పడిన ఖాళీని త్వరలో భర్తీచేయడం జరుగుతుందని దీన్ని మరికొంత కాలము వాయిదావేసే ఉద్దేశము ప్రభుత్వానికి ఏమీలేదని కేరళ ముఖ్యమంత్రి పట్టంతానుపిళ్ళై తెలిపాడు.

కేరళ శాసనసభ మళ్ళీ సమావేశమైనప్పుడు స్పీకర్ ఎన్నిక జరుగగలదన్నాడు శ్రీ పిళ్ళై.

నేటి రాత్రి
సదాశివ్ చిత్రాస్:

భాభికి చుడియాఁ

భాభి కి చూడియా

దిల్షాద్-హైదరాబాద్.
నేడు, రేపు 4 ఆటలు:
12-00, 3-15, 6-15, 9-30 గం॥

ప్రకాష్ అజంతా
మంగళ్ హాట్ సికింద్రాబాద్
నేడు, రేపు 3 ఆటలు:
3 15, 6-15, 9-30 గం॥

—శ్రీ బాలాజీ పిక్చర్ విడుదల.

నేటి రాత్రి
ప్రసాద్ ఆర్ట్స్ పిక్చర్స్

ఇల్లరికం
(తెలుగు)

తా: నాగేశ్వరరావు, జమున,
రాజేశ్వర్-సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.

—నవయుగ విడుదల.

14 వ సంయుక్త వారం
కవితా చిత్రాస్:

వాగ్దానం
(తెలుగు)

సంగీతం:- పెండ్యాల.
తా: నాగేశ్వరరావు,కృష్ణకుమారి, రేలంగి, గుమ్మడి, చలం, సూర్యకాంతం, గిరిజ.

రీగల్- హైదరాబాద్
రాహత్ మహల్
ముషీరాబాద్.
ఆటలు: 3.00, 6-30, 9-30 గం॥
శ్రీఫిల్మ్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
కేదార్ శర్మాస్:

హమారియాద్ ఆయేగి

తా: తనూజ, అశోక్, మాధవి, అనంతకుమార్, సుజాత, నిర్వాన్.
దర్శకత్వం కేదార్ శర్మ సంగీతం సుధీర్

జమ్‌ఖుద్ మహల్
హైదరాబాద్
నేడు, రేపు 4 ఆటలు:
12-30, 3-30, 6-30, 9-30
ఆటల సమయములలో
అడ్వాన్సు బుకింగ్ గలదు.

మినర్వా సికింద్రాబాద్
నేడు, రేపు 3 ఆటలు:
3-30, 6.30 9-30

—నూతన్ పిక్చర్స్ విడుదల.

6 వ సంయుక్త వారం
భానుఫిల్మ్స్ స

ఉస్మానియా ప్రీప్రొఫెషనల్ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, నవం 17

1961 సెప్టెంబర్‌లో జరిగిన ప్రీ ప్రొఫెషనల్ పరీక్షాఫలితాలుఈదిగువ ఇవ్వబడినవి:-

ప్రీ మెడిసిన్

ప్యాసయినవారు 1 3 4 6 7 8 10 11 16 20 23 25 28 58 60 61 68 70 80 81 83 84 86 88 89 91 93 94 96 97 98 99 100 1 5.

కంప్లీటు చేసుకున్నవారు 35 36 37 38 39 40 41 42 43 44 45 46 47 48 50 51 53 54 55 71 72 73 74 76 77 106 7 8 9 10 11 12 13 14 15 16 17.

ఒక సబ్జెక్టులో మాత్రమే తప్పిన వారు 17 24 26 34 57 63 64.

ఈదిగువ వారుఉత్తీర్ణులయినా 17 మే 1960 తేదీ ప్రెస్ నోట్‌ను అనుసరించి తమ సీట్లు కోల్పోయారు:
13 31 87.

ప్రీ అగ్రికల్చర్

ప్యాసయినవారు 118 21 23 24 25 26 28 32 34 36 41 43 44 45.

కంప్లీటు చేసుకున్న వారు 150 51 52 53 54 56.

ఒక సబ్జెక్టులో తప్పిన వారు 129 30 33 40

ప్రీ వెటరినరీ

ప్యాసయినవారు 162 63 65 66 67 70 73 81 85 86 87.

కంప్లీటు చేసుకున్న వారు 188 89

ప్రీ బి.డి.ఎస్.

ప్యాసయినవారు 32 190 91 93 94 95 96 97 98.

ఒక సబ్జెక్టులో తప్పిన వారు 33 192.

ప్రీ ఇంజనీరింగ్

డిస్టింక్షన్‌లో ప్యాసయిన వారు 269

ప్యాసయినవారు 202 8 9 10 11 13 14 15 16 17 18 24 25 33 39 44 50 53 68 70 71 72 73 74 75 76 77 78 307 8 9 10 17 20 22 23 25 27 30 31 35 36 37 38 40 41 43 44 45 46 47 48 51 54 55 56 58.

కంప్లీటు చేసుకున్న వారు 255 56 59 60 61 63 64 80 81 82 83 84 85 86 87 88 89 90 91 92 93 94 95 96 97 98 301 2 3 5 61 62 64 65 66 67 68 69 70 71 72 73 74 75 76 77 78 79 80 81 82 83.

ఒక సబ్జెక్టులో తప్పినవారు 203 21 314 24 29 34 42 50 60.

నెం. 304 అభ్యర్థి ఉత్తీర్ణుడయినా 17మే1960 ప్రెస్‌నోట్‌ను అనుసరించి సీటు కోల్పోయాడు.

ప్రీ టెక్నాలజీ

ప్యాసయినవారు 386 87 88 90 93.

కంప్లీటు చేసుకున్న వారు 394 95 96 97.

ఒక సబ్జెక్టులో తప్పిపోయిన వారు 384.

రాజకమల్ చిత్ర

రాజ్‌కమల్ కళామందిర్స్

ఫూల్ ఔర్ కలియాఁ

నిర్మాత: వి. శాంతారాం

ఈ సంవత్సరములో

ఉత్తమచిత్రముగా ప్రధానమంత్రి బంగారుపతకము పొందిన చిత్రము

నేడు, రేపు ఉ॥ 11-30 గం॥

ప్రత్యేక ఆటలు.

బసంత్ - హైదరాబాద్

మామూలు ఆటల రేట్లప్రకారమే ప్రవేశము

పాఠశాలలకు ప్రత్యేక తగ్గింపు ఆటలు గలవు.

సంప్రదించండి:

మేనేజిమెంట్: ఫోన్: 84472.

హోమివాడియాన్

సంపూర్ణ

రామాయణం

గేవాకలర్‌లో

9 వ వారం

బసంత్ - హైదరాబాద్

ఆటలు: 2-30, 6-0, 9-30.

మరియు

మోహన్ రామా

నిజామాబాద్ వరంగల్

(తెలుగు చిత్రం)

చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

10 వ సంయుక్త వారం

రామకృష్ణా ప్రొడక్షన్స్

టూ కిస్

రాముడు

నేడు చూడండి!

దీపక్ - హైదరాబాద్.

మనోహర్ - సికింద్రాబాద్

2-30, 6-00 మరియు 9-30 గం॥

5 వ వారం:

రాజరాజేశ్వరి- వరంగల్

" " భారత్ - కరీంనగర్

2 వ వారం:

రాధాకృష్ణ- మహబూబ్‌నగర్

మరియు మొహిద్దీన్ - గంగావతి

—ఈస్టిండియా విడుదల.

గృహ నిర్మాణ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం

గృహశాఖా మంత్రుల సమావేశంలో డాక్టర్ గోపాలరెడ్డి ప్రసంగం

భువనేశ్వర్, నవంబరు 17

గృహ నిర్మాణ రంగంలో మనం లోగడ సాధించిన అభ్యుదయం ప్రశంసనీయమైనదనీ, ద్వితీయ ప్రణాళిక లక్ష్యాలను దాదాపుగా సాధించగలిగామనీ కేంద్ర నిర్మాణాలు, గృహాలు, సరఫరాల మంత్రిడాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి గృహనిర్మాణశాఖా మంత్రుల ఆరవ సమావేశంలో ప్రకటించారు. గృహనిర్మాణకార్యక్రమానికి తృతీయ ప్రణాళికలో అత్యధిక ప్రాధాన్యం యిచ్చారని కూడా ఆయన తెలియచేశారు.

తృతీయ ప్రణాళికలో గృహనిర్మాణకార్యక్రమాలకుపబ్లిక్, ప్రయివేటు రంగాలు రెండూకలిపి, పెట్టుబడి మొదటిరెండు ప్రణాళికలలో కంటె ఎక్కువనీ ముఖ్యంగా స్వంత ఆదాయ వర్గాల గృహనిర్మాణ పథకాలకు తృతీయ ప్రణాళికలో రు. 142 కోట్లు కేటాయించారనీ, ద్వితీయ ప్రణాళికలో ఆ కార్యక్రమాలకు 84 కోట్లు మాత్రం కేటాయించారనీ కూడా ఆయననిన్న తెలియచేశారు.

జీవిత భీమాకార్పొరేషను మరి వివిధ గృహనిర్మాణ పథకాలకు 60 కోట్ల రూపాయలు కేటాయించినదనీ, ద్వితీయ ప్రణాళికా కాలములో ఆ సంస్థ 17 1/2 కోట్ల రూపాయలను మాత్రము ఇవ్వడము జరిగినదనీ అన్నారు శ్రీ గోపాలరెడ్డి. తృతీయ ప్రణాళికా కాలములో కొన్ని తలపెట్టిన కేంద్ర గృహనిర్మాణబోర్డు అమలులోకివస్తే ఈపెట్టుబడి ఇంకా పెరుగ గలదనీ, కేంద్రబోర్డు, రాష్ట్రాలలోని బోర్డులూ గృహనిర్మాణ కార్యక్రమాల పురోభివృద్ధికి ఇతరత్రా సాధ్యములాని సాధనసంపత్తిని సమీకరించగలవనికూడా ఆయన చెప్పారు.

మనదైనందిన జీవితంలో ఎక్కువ కాలం ఇంట్లోనే గడుపుకొనునీ, అట్టి సౌకర్యం కల్పించడానికి తగిన శ్రద్ధ వహించాలనీ దేశంలోని గృహాల యొక్క ప్రమాణాలే జాతియొక్క సాంఘికాభ్యుదయానికి నిదర్శనమనీ, ఆహారసమస్య అదుపులోకి వచ్చినందునా, వస్త్రాలుకూడ తగినన్ని వున్నందునా, గృహవసతి విషయం ఎక్కువ శ్రద్ధ వహించాలని కూడా ఆయన అన్నారు. శ్రీ గోపాలరెడ్డి తమ ప్రసంగంలో యింకా యిలాచెప్పారు:

సాలుకు 1800 రూపాయల కంటె తక్కువ ఆదాయం వచ్చేవారికి గృహవసతికి తక్కువ అద్దె సౌకర్యం రూపములో సబ్సిడీ యివ్వాలనీ, మురికి పేటలనిర్మూలనకు సబ్సిడీయివ్వాలనీ, గ్రామాలలో నివేశనస్థలాలుభూములు లేనివ్యవసాయ కూలీలకుఉచితముగా యివ్వాలనీ, గ్రామాలలో వీధుల నిర్మాణానికి, మురుగునీటి సౌకర్యాల కల్పనకూ సబ్సిడీ యివ్వాలని తలపెట్టబడింది. తృతీయ ప్రణాళికలో గృహవసతి కల్పనకు కేటాయించిన మొత్తం సక్రమంగా వినియోగించబడగలదని వక్కాణించారు.

మురికిపేటల నిర్మూలన

"మురికిపేటల నిర్మూలన విషయములో కొంతకృషి జరిగినా చేయవలసినదెంతో వుంది. అది అనేక బాధకబాధకాలతోకూడివున్నదికూడ. అయితే పరిష్కారమార్గాలు అసలు సమస్యకంటె క్లిష్టంగా వుండరాదు. మురికి పేటల నిర్మూలన విషయంలో లక్ష్యాన్ని సాధించాలన్న ఆతురతతో మన ఇంజినీర్లు, పాలక ఉద్యోగులు దానిని అమలులో సాంఘిక ప్రయోజనాలను విస్మరించారు. గృహాలు నిర్మించడంతోనూ లేక నివేశన స్థలాలను సమకూర్చడంతోనూ సరిపోదు. అవి అక్కడ నివసించే ప్రజలు భరించే అద్దెకలిగివుండి. వారిపనస్థలాలకు చేరువలోకూడా వుండాలి. మురికిపేటల నిర్మూలన అనగానే అక్కడ నివసించే వారికి వక్కాఇళ్ళు నిర్మించాలన్న విషయం తోస్తుందిగాని, జనాభా సాంద్రతనుతగ్గించాలనిగాని, పరిసరాల పారిశుద్ధ్యం విషయంగాని గుర్తుకు రాదు. మట్టిగోడలు, తాటాకు కప్పులకు బదులు సిమెంటుగోడలు, ఉక్కు రేకులు వేయాలని ఎక్కడాలేదు. మురికిపేటల నిర్మూలన పథకం అమలు పరచడానికిముందు విస్తరించదుతున్న అనేక ముఖ్య విషయాలున్నాయి. మురికిపేటలలో నివసించేవారికివాటిని తొలగించవలసిన అవసరము ఏమిటో తెలియచెప్పాలి. ఆ విషయాన్ని వారితోచర్చించి వారిసూచనలు తీసుకోవాలి. ఆ కార్యక్రమం వారి స్వంత కార్యక్రమమనుకునేట్లు చేయాలి. ప్రాజెక్టు నిర్వహణకు వారి సహాయ సహకారాలను పొందాలి. ఈ కార్యక్రమనిర్వహణ ప్రభుత్వశాఖ ఏదో ఒకదానికి చెందివుండక పోవడమువల్ల యీ లోపాలు జరుగుతున్నాయి. కానిపక్షంలో స్వచ్ఛందసంస్థలు తదితరసంస్థల సహకారాన్ని పొందాలి.

ఇన్ని ఇబ్బందులున్నా ఈ 5 సంవత్సరాలలోనూ 200 మురికిపేటల నిర్మూలన పథకాలు 17 కోట్ల రూపాయల వ్యయంతో మంజూరు చేయబడ్డాయి. పిటిక్రింద నిర్మించతలపెట్టిన గృహనిర్మాణ యూనిట్లలోనూ 17,000 పూర్తి అయినాయి. 1959 అక్టోబరులో ప్రవేశపెట్టిన స్థలసేకరణ, అభివృద్ధి పథకానికి ద్వితీయ ప్రణాళికా కాలంలో మిగిలిన 15నెలలలోనూ రు. 2.90 కోట్లు కేటాయించగా ఆ మేరకు రాష్ట్రాలు రు. 2.21 కోట్లు వినియోగించుకున్నాయని శ్రీ గోపాలరెడ్డి వివరించారు.

గ్రామ గృహనిర్మాణ పథకాలు

గ్రామ గృహనిర్మాణ పథకాలు 1957 ఆగస్టు నుంచీ అమలులోకి వచ్చాయి. ఆర్థిక కొరతవల్ల, యీపథకం 5,000 గ్రామాలకే పరిమితం చేయబడింది. తద్వారా గణించిన అనుభవాన్నిబట్టి ఇతర ప్రాంతాలకు ముందుముందు విస్తరింప చేయబడుతుంది. తృతీయ ప్రణాళికలో భూములులేని వ్యవసాయ కూలీలకు నివేశన స్థలాలు ఇవ్వడానికి ధనం కేటాయించటం జరిగింది. ఈ పథకానికి తృతీయ ప్రణాళికలో రు. 12.70 కోట్లు కేటాయించబడ్డాయి ద్వితీయ ప్రణాళికలో కేటాయించిన మొత్తం రు. 5 కోట్లు అని ఆయన చెప్పారు.

సాలుకు రు 6,000 ఆదాయం మించనివారు 30 సంవత్సరాలలో తిరిగి చెల్లించే పద్ధతిలో గృహనిర్మాణానికి ఋణాలు తీసుకుంటున్నారు. ఈ పథకం బహుళ వ్యాప్తిలోవున్నది. అయితే యీ పథకంక్రింద సాలు ఆదాయము 1900 నుంచి 6,000లోపు వున్నవారే యీ పథకాన్ని ఎక్కువగా వినియోగించుకోగలుగుతున్నారు. నెలకు రు. 150లు వచ్చేవారికి ఇది ఉపయోగంలేదు. వారికి ఏదో ఒక సౌకర్యము చేయవలసి వున్నది. వారుఇచ్చుకోగల అద్దెకు శుభ్రమయిన ఇళ్ళు ఇవ్వాలి. అట్టిగృహాల నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వాలకూ, గృహనిర్మాణ బోర్డులకూ, స్థానిక అధికారులకూ,తక్కువ వడ్డీకి ఋణాలు యివ్వాలని తలపెట్టబడింది. కొంత సబ్సిడీ రూపములో ఇవ్వాలి. 1954లో ఈ పథకం అమలులోకి వచ్చినప్పటినుంచీ 93,590 ఇండ్లు నిర్మాణం మంజూరు కాగా 68,815 నిర్మించబడ్డాయని కేంద్ర మంత్రి తెలిపారు.

కార్మికులకు గృహాలు

పారిశ్రామిక కార్మికుల గృహనిర్మాణ సహాయపథకం క్రింద 64,956 కొత్త ఇళ్ళు మంజూరుకాగా 61,75 ఇళ్లు నిర్మించబడ్డాయి. ద్వితీయప్రణాళికాలక్ష్యం 96 1/2 శాతం సాధించబడింది. ఈ పథకానికి రు.27కోట్లు కేటాయింపగా మంజూరైన కొత్త ప్రాజెక్టుల వ్యయం రు. 25 53 కోట్లు. ఈపథకం 9 ఏళ్లుగా అమలులో వుంది. అయినా ఇది ఇప్పటికీ సంతృప్తికరముగా అమలు జరగడంలేదు.

సహకార సంఘాల సభ్యత్వంగల పారిశ్రామిక కార్మికులుగృహనిర్మాణ వ్యయంలో ప్రభుత్వంవద్దనుంచినూటికి 90వంతులు, అందులో 25శాతంసబ్సిడి క్రింద మిగిలినది ఋణం క్రింద పొందవచ్చును. ఇంకా అవసరమైన మొత్తం కార్మికులు తమ ప్రావిడెంటు ఫండు నుంచి తీసుకోవచ్చును. వివిధ గృహనిర్మాణ సంస్థలు కేంద్రంనుంచిపొందిన ధనసహాయం మొత్తంరు.22.25 కోట్లు 1952 సెప్టెంబరులో ఈ పథకం అమలులోకివచ్చినప్పటినుంచీ 1961సెప్టెంబరు వరకూ 1 42,617 గృహాల నిర్మాణం మంజూరుకాగా 1108,628 గృహాలు నిర్మించబడ్డాయి.

మధ్యాదాయ వర్గాలు, స్వల్పజీతాలుగల ప్రభుత్వోద్యోగులకు గృహనిర్మాణ పథకాలు 1956 ఫిబ్రవరిలో ప్రారంభించినప్పుడు జీవితభీమాకార్పొరేషను రు 12కోట్లుఇవ్వడానికి అంగీకరించింది. అయితే అవసరాలు పెరిగినందువ ద్వితీయ ప్రణాళికలోని చివరి మూడు సంవత్సరాలలో జీవిత భీమాకార్పొరేషను రు. 17.40 కోట్లు ఇవ్వడం జరిగింది అని మంత్రి విపుల పరిచారు.

.....

శుదాయుర్వేద విద్యార్థి ప్రతినిధులుగవర్నర్ వద్దకురాయబారం

హైదరాబాద్, నవం 17

ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలలో యీనెల 4 నుంచి సమ్మెచేస్తున్న శుద్ధ ఆయుర్వేద విద్యార్థుల ప్రతినిధులు నిన్న రాష్ట్రగవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ వద్దకు రాయబారం వెళ్ళి తమ విద్యాసంస్థను ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అనుబంధ సంస్థగా రూపొందించాలని అభ్యర్థించారు.

గవర్నర్ తనను కలుసుకున్న విద్యార్థి ప్రతినిధులు తెలిపిన విషయాలను సావధానంగా విని ఈ సందర్భములో ఇండియన్ మెడిసిన్ స్పెషలాఫీసర్‌తోను, ఉస్మానియా యూనివర్సిటీ ఉపాధ్యక్షుడితోను మాట్లాడుతామని చెప్పినట్లు తెలుస్తున్నది. తర్వాత విద్యార్థి ప్రతినిధులు, శాసన సభ్యులు శ్రీ కామయ్య శ్రీ మునుస్వామిని కలుసుకొన్నారు.

...—

నారాయణగూడా రేడియంట్ రీడింగురూంయొక్క పంచమ వార్షికోత్సవ కార్యక్రమాలు

శ్రీ న్యాయపతి రాఘవరావు (రేడియో అన్నయ్య) అధ్యక్షతన నవంబరు 19వ తేదీ సాయంత్రం 6 న్నర గంటలకు జరుగును. శ్రీ కోదాటి నారాయణరావు, శ్రీమతి సుమిత్రాదేవి (ఎం.ఎల్.ఏ) ఉపన్యసించెదరు. గతనెలలో జరిగిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో నెగ్గినవారికి డా॥ సి.రంగస్వామి బహుమతి ప్రదానము చేస్తారు.

నిరాయుధీకరణ ప్రపంచ మనుగడ

పరస్పర ఆధారితాలని ప్రధాని నెహ్రూ

మెక్సికో, నవంబర్ 17

నిరాయుధీకరణ ప్రపంచ ప్రజలందరికీ ముఖ్యమైనదని ప్రధాని నెహ్రూ నిన్న ఇక్కడ తెలిపారు.

తాము దిగిన హోటల్‌లో పత్రికా పతినిధులతో మాట్లాడుతూ శ్రీ నెహ్రూ నిరాయుధీకరణ తప్పనిసరి మరియు అవశ్యకమని లేనిచో సర్వ విధ్వంసకమైన యుద్ధానికి మన మంతా సన్నిహితులం కాక తప్పదన్నారు. భారతప్రధాని ఇంకాఇలా తెలిపారు:-

ప్రసిడెంట్ కెన్నడి రష్యా ప్రధాని కృశ్చేవ్ నిరాయుధీకరణ ఆవశ్యకతను గుర్తించారు. ఈ అగ్రరాజ్యాల మధ్య వివరాలకు సంబంధించిన ఈ సమస్యపై కొన్ని అభిప్రాయ భేదాలుండవచ్చును. అణ్వాయుధాల పరిహరణ నిషేధానికి అగ్రరాజ్యాలకు ఆమోద యోగ్యమైన ఒక పథకం రూపొందింపబడవచ్చును. జెర్లిన్ సమస్య గూడా పరిష్కరింపబడాలి.

రష్యాలేక మరేఅగ్రరాజ్యమంటే భారత దేశానికి ఇష్టమని లేకవ్యతిరేకమని తలచరాదు. వివిధ ప్రపంచ సమస్యలపై ఏది మంచో ఏదికాదోమా అభిప్రాయాన్ని నిష్కర్షగా తెలుపుతాము అంతే. అన్ని జాతులనుధ్య పరస్పర సామరస్యం పెరుగాలనే మా ఆకాంక్ష.

ఇండియా-పోర్చుగల్ మధ్య గోవా సమస్యను మేము శాంతియుతంగానే పరిష్కరింప దలుస్తున్నాం. మేము తలచే పక్షములో గోవాను మూడు రోజుల్లోగా ఆక్రమించగలం. కాని అందుకు పూనుకోవడంలేదు. అక్కడి భారతీయులను పోర్చుగల్ పాలకులు పీడించడం ఎక్కువైతే మేము తప్పనిసరిగా ఇతర చర్యలగూర్చి ఆలోచించవలసివస్తుంది.

ఇండియా-పాకిస్థాన్ మధ్యగూడా కొన్ని సమస్యలు ఉన్నాయి,

—

(మొదటి పేజి తరువాయి)

ఆంధ్రప్రదేశ్‌లోని 20 జిల్లాలలో వరి పంటలపోటీ జరుగుతుంది. కనీసం 15 మంది పోటీదారులైనా నమోదు కానిచో ఆయా గ్రామంలో యీ పోటీలను నిర్వహించరు. అదే విధంగా జిల్లాకు స్థాయిలో కనీసం 50 మంది పోటీదారులైనా నమోదు కానిజిల్లాకు ల్లో యీ పోటీలు నిర్వహింపబడవు. పోటీదారులకు కనీసం సంఖ్యలేని గ్రామం, జిల్లాకు చెందినపోటీదారులు పై స్థాయిపోటీలలో పాల్గొనవచ్చు. అయితే గ్రామం, జిల్లాకు స్థాయి బహుమతులు మాత్రం వీరికి లభించవు. ప్రతి భూఖండానికి రు. 1 చొప్పున రుసుం చెల్లించి, వ్యవసాయ విస్తరణాధికారికిగాని జిల్లాకు, తాలూకా వ్యవసాయ సహాయకునికిగాని, నిర్ణీత ధరఖాస్తు ఫారమును పంపాలి. వ్యవసాయ విస్తరణాధికారి, వ్యవసాయ సహాయకులు దరఖాస్తు ఫారములు స్వీకరించే ఆఖరు తేదీని, జిల్లా వ్యవసాయశాఖాధికారి తర్వాత నిర్ణయిస్తారు. నిర్ణీత గడువు తర్వాత పంపే దరఖాస్తులను స్వీకరించరు. దిగువ తెల్పిన బహుమతులను యిస్తారు:

(1) రాష్ట్ర బహుమతి గ్రహీతకు రు. 500ల విలువగల ఆధునిక వ్యవసాయ పరికరాలు, రు. 150 విలువగల ఒక స్వర్ణపతకం. (2) జిల్లా బహుమతి గ్రహీతకు రు. 100ల విలువగల ఆధునిక వ్యవసాయ పరికరాలు. (3) జిల్లాకు బహుమతి గ్రహీతకు రు. 80ల విలువగల ఆధునిక వ్యవసాయ పరికరాలు. (4) గ్రామబహుమతి గ్రహీతకు మొదటి బహుమతి రు. 10ల విలువగల ఆధునిక వ్యవసాయపరికరాలు, రెండవ బహుమతి రు. 5ల విలువగల ఆధునిక వ్యవసాయ పరికరాలు.

వర్తమాన ఫసలీ సంవత్సరంలో (1960 జూలై 1వ తేదీ నుంచి 1961 జూన్ 30 వరకు) నీటి పారుదల లేకుండా పండించిన జొన్నపంట నికర ఉత్పత్తికి, జొన్న పంట పోటీ వర్తిస్తుంది. వరి పంట పోటీకి నిర్ణయించినట్లే జొన్నపంట పోటీకి కూడా గరిష్ట ఎకరాలుబడినిబట్టి బహుమతులు ఇస్తారు.

ఎమ్.సి.సి, ప్రెసిడెంటు జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్

ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం ద్వారా ప్రత్యక్ష వ్యాఖ్యానం ప్రసారం

హైదరాబాద్, నవం 17

నవంబర్ 18, 19, 20 తేదీలలో హైదరాబాద్‌లో ఎమ్. సి. సి. ప్రెసిడెంటుపై, జట్ల మధ్య జరిగే క్రికెట్ మ్యాచ్ హైదరాబాదుపై ఆకాశవాణి కేంద్రంప్రత్యేక వ్యాఖ్యానం ప్రసారము చేస్తుంది.

నేటి సాయంత్రం ఉభయ జట్లకు గవర్నర్ శ్రీ సచార్ రాజభవన్‌లో విందుచేశారు. ఉభయ జట్లలో ఆడేవారు వీరు:

ప్రెసిడెంటు జట్టు; కంట్రాక్టర్ (కెప్టెన్), జైసింహా, మంజ్రేకర్, ఉమ్రిగర్, బోర్డే, కిర్పాల్ సింగ్, సలీందుర్రాని, దేశాయి, రాజనే, ఇంజినీర్, గుప్తే, కుందేరాం (వికెట్ కీపర్). సర్ దేశాయి. ఎం. సి. సి. జట్టు: రిచర్డసన్, బార్యర్, బారింగ్టన్, డెక్స్‌టర్ (కెప్టెన్,)ఎం.జె.కె. స్మిత్, పార్ఫిట్, లాక్, డేవిడ్, వైట్, ఎ.బ్రౌన్, నైట్, జి. మిల్మన్(వికెట్‌కీపర్).

రేడియోనుండిమ్యాచ్ వ్యాఖ్యాన ప్రసారం యీ క్రింది సమయాలలో జరుగుతుంది:

1961 నవంబర్ 18, శనివారము 10-30 గంటల నుంచి 12-10 వరకు ఎ. బి.ల నుంచి 12-10 గంటల నుండి 12-30 వరకు ఎ- నుంచి మాత్రమే 2-30 గంటల నుండి 3-15 వరకు ఎ, బి.ల నుంచి 3-35 గంటల నుండి 4-15 వరకు బి-నుంచి మాత్రమే 4-15 గంటల నుంచి 4-35 వరకు ఎ, బి.ల నుంచి 1961 నవంబర్ 19, ఆదివారం: 10-30 గంటల నుండి 12-30 వరకు ఎ, బి.ల నుంచి 2-20 గంటలనుండి 3-15 వరకు బి-నుంచి మాత్రమే 3-35 గంటల నుండి 4-00 వరకు బి-నుంచి మాత్రమే 4-00 గంటలనుండి 4-35 వరకు ఎ, బి. ల నుంచి 1961 నవంబర్ 20, సోమవారం: 10-30 గంటల నుండి 11-40 వరకు ఎ, బి.ల నుంచి 11-40 గంటల నుండి 12-30 వరకు బి- నుంచి. మాత్రమే 2-30 గంటల నుండి 3-15 వరకు ఎ, బి.ల నుంచి 3-35 గంటల నుండి 4-35 వరకు ఎ, బి.ల నుంచి ఈ క్రిందివారు వ్యాఖ్యానం చేస్తారు: శ్రీ డికి డుత్నగర్. శ్రీ ఆర్.నారాయణస్వామి, కెప్టెన్, శ్రీ సి. ఎస్. గణపత్, శ్రీ శరత్‌చంద్ ఖన్నా.

—

శ్రీమతి కుసుమావతి దేశపాండే మృతి

న్యూఢిల్లీ, నవం 17

ఆలిండియా రేడియో మహిళలు బాలల కార్యక్రమాల చీఫ్ ప్రొడ్యూసర్ శ్రీమతి కుసుమావతి దేశపాండే (57) నేటి సాయంత్రం గుండెపోటు వల్ల మరణించింది. ఆమె సాహిత్య అకాడమి నిమిత్తం మరాఠీ సాహిత్య చరిత్రను ఇంగ్లీషులో రచిస్తున్న ప్రఖ్యాత మరాఠీ రచయిత్రి.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయం

తేదీ: 17 నవంబరు 1961

వాయిదాపడిన హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం నవంబరు 27 వ తేదీ సోమవారం సాయింత్రం 8 గంటలకు దారుష్షఫాలోని కార్పొరేషన్ హాల్లో ఈ దిగువ అంశముల పరిశీలనకై జరుగును:

1961 నవంబరు 4 తేదీనాటి నం. 5 అజెండాలోని 4 నుండి 16, 18 నుండి 88 అంశాలు.

1961 నవంబరు 11 నాటి నం. 6 అజెండాలోని నెం. 89 అంశం.

కార్యదర్శి

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

చలనచిత్ర కాంతికిరణాలకు తారాగణానికి ఘనస్వాగతం

నేడే గాంధీభవన్ ఆడిటోరియంలో

ఆంధ్రప్రదేశ్ ఫిలింజర్నలిస్టుల అసోసియేషన్‌వారు 1960-61 చలనచిత్రాల్లో ప్రతిభా సామర్థ్యాలకుగాను

యీ దిగువ ప్రముఖులకు బహుమతు లందజేస్తారు:

మొగలే ఆజం నిర్మాత కె. ఆసిఫ్, దేవానంద్, మీనాకుమారి, ప్రాణ్, నిషి, జానీవాకర్, రెహమాన్, ఆశాపరేఖ్, ఓంప్రకాశ్, లలితాపావర్, శంకర్-జైకిషన్, షకీల్ బదాయునీ, అక్తరుల్ ఇమాం, మహ్మద్ రఫీ, లతామంగేష్కర్, ఆర్. డి. మాథూర్, ఎం. కె. సయ్యద్, జుగ్గి, ఆజీజ్, సత్యేన్ బోస్, జాయ్‌ముఖర్జీ, సయిదాఖాన్, వాన్‌షిప్లే.

ఈ మహోత్సవ సభకు

నేటి సాయంత్రం 6-30 లకు

రాష్ట్ర వ్యవసాయ కార్మిక మంత్రి

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి

అధ్యక్షత వహించి, బహుమతి ట్రాఫీలు అందజేస్తారు.

హైదరాబాద్ మేయర్

శ్రీ రామ్మూర్తి నాయుడు

అహూతులకు స్వాగతమిస్తారు.

మరో ఆకర్షణ

ముషాయిరా

మొగలే ఆజం నిర్మాత- దర్శకుడు శ్రీ కె. ఆసిఫ్ అధ్యక్షతన ప్రఖ్యాత చలనచిత్రకవులు షకీల్ బదాయునీ, అక్తరుల్ ఇమాం, ఆజీజ్ ఖైసీ, తదితర స్థానిక ప్రముఖకవులు కవితాగానం చేసారు.

తారాగణం సినీప్రముఖులు కూడా హాజరవుతారు.

(అహూతులు, డోనర్ టికెట్లుకలవారు మాత్రమే ప్రవేశార్హులు)

డోనర్ టికెట్లు: రు. 25/-, 15/-, 10/-, 5/-, 3/-.

దొరుకు చోట్లు:

(1) అలీకాలేజ్ (అలిస్టోర్స్ ఆక్షనీర్స్), ముకర్రంజాహి రోడ్, ఫోన్: 5050.

(2) ప్రభాత్ టాకీస్, కాచిగూడా, ఫోన్: 84548.

(3) గాంధీభవన్ థియేటర్ వద్ద సాయంత్రం 5 గంటల నుండి

నోట్:- నిరాశపాలు కాకుండా ముందుగానే మీ సీటు రిజర్వు చేసుకోండి.

జనరల్ సెక్రెటరీ

ఆంధ్రప్రదేశ్ ఫిలిం జర్నలిస్టుల సంఘం.

ప్రొటోటైప్ ఉత్పత్తి శిక్షణ కేంద్రం

హౌరాలో జపాన్ ప్రధాని ఇకెడాచే ప్రారంభోత్సవం

కలకత్తా, నవంబర్ 17

ఇక్కడికి 8 మైళ్ళ దూరంలోగల హౌరాలో ప్రొటోటైప్ ఉత్పత్తి మరియు శిక్షణ కేంద్రానికి జపాన్ ప్రధాని హయాటా ఇకెడా నేడు లాంఛన పూర్వకంగా ప్రారంభోత్సవం చేశారు. ఈశిక్షణ సంస్థ ఇండియా-జపాన్ సహకారముతో ఏర్పరచబడింది.

ఈ కార్యక్రమానికి కేంద్ర పరిశ్రమల మంత్రి మనుభాయిషా పట్నీను బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టరు బి.సి. రాయ్ జపాన్ ప్రధాని వెంటవచ్చిన అధికార బృందము కలకత్తాలోని జపానీయులు హాజరయినారు.

జపాన్ ప్రధాని ఇకెడా మాట్లాడుతూ ఆర్థికాభివృద్ధినిగూర్చి మాటలలో ఎంతైనా చెప్పవచ్చుని కాని సాధన కష్టమని అన్నారు. నాలుగు వందల మిలియన్‌ల జనాభాగల భారతదేశము ఆర్థికాభివృద్ధికై సాగిస్తున్న కృషి తమను అతిగా ఆకర్షిస్తున్నదని వివిధ పంచవర్ష ప్రణాళికల ద్వారా ఈదేశము శీఘ్రగతిన అభివృద్ధి పొందాలని ఇకెడా కాంక్షించారు.

భారతదేశములో దాదాపు ఇరువది మిలియన్‌ల ప్రజలు చిన్నతరహా మరియు కుటీర పరిశ్రమలలో పని చేస్తున్నారంటే తమకు సంతృప్తిని కలిగిస్తున్నదని ఉభయ దేశాల ప్రభుత్వాల సహకారముతోనిర్వహింపబడే ఈసంస్థ పరిశ్రమల ఉత్పత్తి శక్తిని నాణ్యతను హెచ్చించడానికి తోడ్పడగలదని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తమకు దీనికి ప్రారంభోత్సవము చేయడము ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నదన్నారు.

—...

జనవరి 17 నుండి డేనిష్ ప్రధాని భారత పర్యటన

కోపెన్‌హేగెన్, నవం 17

డేనిష్ ప్రధాని విగ్గో కాంప్‌మాన్న్, విదేశీయాంగ మంత్రి జెన్స్‌బట్టో క్రాగ్ జనవరి 17 నుండి 12 రోజుల పాటు భారతదేశాన్ని దర్శిస్తారని నేడు ప్రకటించబడింది. ప్రధాని జనవరి 19 నుండి ఇజ్రాయిల్‌ను పర్యటించి ఆ తర్వాత భారతదేశానికి వెళ్ళుతారు. విదేశీయాంగ మంత్రి జెన్స్ రాబదంపతులతో కూడిథాయ్‌ల్యాండును దర్శించిన పిదప భారతదేశం చేర్తారని ఆ ప్రకటనలో వుంది.

నేడే చూడండి!

సికింద్రాబాద్..అలంకార్ లో

హైదరాబాద్.. అశోక్ లో

రాజశ్రీ వారి

శేఖాఫిరాజా

తారాగణం..నాగేశ్వరరావు..కాంతారావు..రేలంగి..రాజసులోచన..దేవిక..గిరిజ

దర్శకుడు...రామకృష్ణ

సంగీతం...ఘంటసాల

మార్కండేయ- వరంగల్

ఆటల సమయాలు: 3-00, 6-15 మరియు 9-30.

రమేష్- నిజామాబాద్

అలంకార్‌లో సోమవారం నుండి ప్రతిరోజు సా॥ 3-00 గం॥ మ్యాట్నీ.

శశిమహల్- రాయచూర్

—శ్రీ రాజేశ్వరీ పిక్చర్స్ విడుదల.

Edited Printed and Published by N. Nrotham Reddy M. A. for the Golconda Publication Ltd Golconda Printing Press Hyderabad A. P